
ప్రాణాలు పోయాయనే అనుకున్నా



2

TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
మంగళవారం జూలై 16,2024




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం జూలై 16,2024 పేజీలు :8 వెల :రూ 6/-

# రుణమాఫీ ఇలా..!



## తెల్ల రేషన్‌కార్డే ప్రామాణికం




### 2 లక్షల వరకే. పంటరుణా లకే వర్తింపు

- -రైతు రుణాల మాఫీకి మార్గదర్శకాలు జారీ
- -కుటుంబానికి గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు లబ్ధి
- -పథకం అమలుకు ప్రత్యేక వెబ్‌పోర్టల్
- -మొదట చిన్న మొత్తాలకు, తర్వాత పెద్ద మొత్తాలకు విడుదల
- -ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక విభాగం
- -మోసపూరితంగా పొందితే రికవరీ

**2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకున్న వాటికి వర్తింపు**

**రీ షెడ్యూల్ రుణాలకు నో ఛాన్స్**

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. పథకం అమలు విధి విధానాలను వివరిస్తూ సోమవారం ఉత్తర్వులు (జీవో ఆర్టీ నంబరు 567) జారీ చేసింది. ఒక రైతు కుటుంబానికి గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేయనుంది. రైతు కుటుంబం గుర్తింపునకు తెల్లరేషన్ కార్డు(ఆహారభద్రత కార్డు)ను ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ప్రకటించింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. రుణమాఫీ సొమ్ము నగదు బదిలీ ద్వారా లబ్ధిదారుల రుణ ఖాతాలకు జమవుతుందని వెల్లడించింది. ఆరోహణ క్రమంలో మొదట చిన్న మొత్తాలు, తర్వాత పెద్ద మొత్తాల రుణాలను మాఫీ చేస్తామని వివరించింది. పునర్ వ్యవస్థీకరించిన (రీషెడ్యూలు) రుణాలకు, ఎస్‌హెచ్‌జీ (స్వయం సహాయ గ్రూపులు), జేఎల్‌జీ (ఉమ్మడి రుణ గ్రూపులు), ఆర్ఎంజీ (రైతు మిత్ర గ్రూపులు), ఎల్ఈసీఎస్ (కౌలుదారులు) రుణాలకు ఈ మాఫీ వర్తించదని స్పష్టం చేసింది. రుణమాఫీ అమలు కోసం ప్రత్యేక వెబ్‌పోర్టల్ ఏర్పాటు చేస్తామని, రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యేక విభాగం ద్వారా 30 రోజుల్లోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ఎవరైనా మోసపూరితంగా రుణమాఫీని పొందితే వారి నుంచి డబ్బులను తిరిగి తీసుకుంటామని స్పష్టంచేసింది. వ్యవసాయాభివృద్ధి, రైతుల సంక్షేమం కోసమే శాసనసభ ఎన్నికల్లో రూ.2 లక్షల మేరకు పంట రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దానికి అనుగుణంగా కసరత్తు చేసి, తాజాగా ఈ మార్గదర్శకాలను విడుదల చేసింది. వ్యవసాయాభివృద్ధికి, రైతుల ఆర్థిక పరిస్థితిని, సంక్షేమాన్ని మెరుగుపరిచేందుకు రుణమాఫీని ఒక అత్యవసర పెట్టుబడిగా వివరాలు 2 పేజీలో

# బీసీ రిజర్వేషన్లు పెంచుతాం

## పంచాయతీ ఎన్నికలకు సిద్ధంకండి


**అక్షర విజేత హైదరాబాద్**

కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా రాష్ట్రంలో స్థానిక సంస్థలకు త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుదల కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. స్థానిక ఎన్నికలపై సోమవారం సచివాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, మాజీ మంత్రి జానారెడ్డి, సీఎం సలహాదారు నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సీఎస్ శాంతికుమారి, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, పంచాయతీరాజ్ కార్యదర్శి లోకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్ల పెంపుపై చర్చించారు. ఇప్పటికే కులగణన నిర్వహణకు ఆమోదం తెలిపినందున.. దాని ఆధారంగా ఎన్నికలు జరిపేందుకు ఎంత సమయం పడుతుందని రేవంత్ అధికారులను వివరాలు 2 పేజీలో

# ఇంద్రావతి నుంచి కావేరికి నీటి ఎత్తిపోత

**జాతీయ నీటి అభివృద్ధి సంస్థ కొత్త ప్రతిపాదన**

**ఇచ్చంపల్లి, సమ్మక్కసాగర్‌లూ పరిశీలనలో ఉన్నట్లు వెల్లడి**



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

జాతీయ నదుల అనుసంధాన ప్రాజెక్టులో గోదావరి-కావేరి లింక్-2 కింద జాతీయ నీటి అభివృద్ధి సంస్థ(ఎన్‌డబ్ల్యూడీఏ) కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చింది. గోదావరి నుంచి నేరుగా కావేరికి నీటిని తరలించకుండా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఇంద్రావతి నదిపై బ్యారేజీలు నిర్మించి అక్కడి నుంచి తరలించాలని ప్రతిపాదించింది. సోమవారం ఎన్‌డబ్ల్యూ2డీఏ 74వ సాధారణ సమావేశం దిల్లీలో జరిగింది. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఎన్‌డబ్ల్యూడీఏ డైరెక్టర్ జనరల్ భూపాల్ సింగ్ పాల్గొన్నారు. సంస్థలో సభ్యులైన రాష్ట్రాలు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నాయి. తెలంగాణ నుంచి నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్, అంతర్రాష్ట్ర జలవనరుల విభాగం ఇంజినీర్లు పాల్గొన్నారు. గోదావరి నుంచి ఛత్తీస్‌గఢ్ వినియోగించుకోని 148 టీఎంసీల నీటిని తీసుకునేపాయింట్‌పై తెలంగాణ పలు సందేహాలు వ్యక్తం చేయడంతో దీనిపై మరోమారు అధ్యయనం చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. ఇచ్చంపల్లి నుంచి నీటిని తీసుకోవాలని భావిస్తున్నప్పటికీ ప్రత్యామ్నాయాలనూ పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. ఇంద్రావతి నుంచి తీసుకోవాలా.. ఇచ్చంపల్లి లేదా సమ్మక్కసాగర్ నుంచా అనే విషయంలోవివరాలు 2 పేజీలో

## విధానపరమైన నిర్ణయాల్లో

# మీ పాత్ర ఏంటి?

### కాళేశ్వరంపై ప్రస్తుత, మాజీ ఐఏఎస్ అధికారులను ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్

**నిధుల కేటాయింపు, అంచనాల్లో మార్పులు తదితర అంశాలపై ఆరా**

**అఫిడవిట్ల రూపంలో సమాచారం సమర్పించాలని ఆదేశం**

**విచారణకు హాజరైన రామకృష్ణారావు, స్మితా సభర్వాల్, సోమేశ్, జోషి, రజత్‌కుమార్, వికాస్‌రాజ్, బొజ్జా విచారణకు హాజరైన వికాస్‌రాజ్, రజత్‌కుమార్, స్మితా సభర్వాల్, రాహుల్ బొజ్జా**



**అక్షర విజేత హైదరాబాద్**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, దస్త్రాల ఆమోదం విషయంలో విధానపరమైన నిర్ణయాల్లో ఎలాంటి పాత్ర పోషించారంటూ పలువురు ప్రస్తుత, మాజీ ఐఏఎస్ అధికారులను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించినట్లు తెలిసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ చేస్తున్న కమిషన్ మొత్తం పది మంది ప్రస్తుత, మాజీ ఐఏఎస్ అధికారులకు నోటీసులు పంపినట్లు తెలిసింది. వీరిలో ఏడుగురు సోమవారం విచారణకు హాజరయ్యారు. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో అదనపు కార్యదర్శిగా, నీటిపారుదల శాఖ కార్యదర్శిగా పనిచేసిన స్మితా సభర్వాల్, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రజత్‌కుమార్, కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన వికాస్‌రాజ్, నీటిపారుదల శాఖ కార్యదర్శిగా పనిచేసిన స్మితా సభర్వాల్, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రజత్‌కుమార్, కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన వికాస్‌రాజ్, గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్‌కుమార్, ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఎస్కే జోషి వీరిలో ఉన్నారు. జోషి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణలో పాల్గొన్నారు. ఇప్పటివరకు సాంకేతిక అంశాలపైనే దృష్టి సారించిన కమిషన్.. ఆర్థికశాఖకు చెందిన ఐఏఎస్ అధికారులను విచారణకు పిలిచిన నేపథ్యంలో ఆర్థికాంశాలపైనా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ సలహాదారు వెదిరె వివరాలు 2 పేజీలో




# తెల్ల రేషన్‌కార్డే ప్రామాణికం

మొదటిపేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

**వ్యవసాయాభివృద్ధి, రైతుల సంక్షేమం కోసమే**

శాసనసభ ఎన్నికల్లో రూ.2 లక్షల మేరకు పంట రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దానికి అనుగుణంగా కసరత్తు చేసి, తాజాగా ఈ మార్గదర్శకాలను విడుదల చేసింది. వ్యవసాయాభివృద్ధికి, రైతుల ఆర్థిక పరిస్థితిని, సంక్షేమాన్ని మెరుగుపరిచేందుకు రుణమాఫీని ఒక అత్యవసర పెట్టుబడిగా గుర్తించామని, రాష్ట్రంలో వ్యవసాయ కార్యకలాపాలు స్థిరంగా ఉండేలా చూడడానికి రుణమాఫీ-2024 పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. రుణమాఫీ ద్వారా అత్యవసర వ్యవసాయ ఇన్‌పుట్‌ల కొనుగోలుకు అవకాశం లభిస్తుందని, రుణగ్రస్తత నుంచి అన్నదాతలను ఈ పథకం కాపాడుతుందని ఆశాభావం వ్యక్తంచేసింది.

**రూ.2 లక్షలకంటే అధికంగా ఉంటే ముందే చెల్లించాలి**

రుణమాఫీ అమలు కోసం వ్యవసాయ శాఖ సంచాలకులు, నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్‌ఐసీ) సంయుక్తంగా ఒక వెబ్‌పోర్టల్‌ను నిర్వహిస్తాయి. అందులో ప్రతి రైతు కుటుంబానికి చెందిన రుణఖాతాల వివరాలు, అర్హత మొత్తాన్ని నిర్ణయించడానికి సౌకర్యం ఉంటుంది. పథకం సమాచారాన్ని భాగస్వాములందరితో పంచుకోవడానికి, రైతుల ఫిర్యాదుల పరిష్కారానికి మాడ్యూళ్లు కూడా ఉంటాయి.

తెలంగాణలో భూమి కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీకి అర్హత ఉంటుంది. అందులో కుటుంబ యజమాని/యజమానురాలు, ఆయన/ఆమె జీవిత భాగస్వామి, పిల్లలు ఉంటారు. రైతు కుటుంబాన్ని నిర్ణయించడానికి పౌరసరఫరాల శాఖ వారి ఆహార భద్రత (తెల్లరేషన్‌కార్డు) డేటాబేస్‌ను ప్రామాణికంగా తీసుకుంటారు. ప్రతి రైతు కుటుంబానికి 2023 డిసెంబరు 9 నాటికి ఉన్న మొత్తం రుణం కానీ, రూ.2 లక్షల వరకు కానీ ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని పొందేందుకు అర్హత ఉంటుంది. ఏదైనా కుటుంబానికి రూ.2 లక్షలకు మించి ఉంటే... రుణమాఫీ వర్తించే మొత్తానికంటే అధికంగా ఉన్న రుణాన్ని మొదట బ్యాంకులకు చెల్లించేయాలి. ఆ తర్వాతే రూ.2 లక్షలను రైతు కుటుంబీకుల రుణ ఖాతాలకు బదిలీ చేస్తారు. పీఏసీఎస్‌లైతే రుణమాఫీ మొత్తాన్ని డీసీసీబీ/బ్యాంకు బ్రాంచులకు విడుదల చేస్తాయి. ఆ బ్యాంకు వారు మాఫీ మొత్తాన్ని పీఏసీఎస్‌లో ఉన్న రైతు రుణఖాతాల్లో జమ చేస్తారు.

రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణమున్న పరిస్థితుల్లో కుటుంబంలోని మహిళల రుణాన్ని మొదట మాఫీ చేస్తారు. మిగిలిన మొత్తాన్ని దామాషా పద్ధతిలో పురుషుల పేరిట తీసుకున్న రుణాలకు వర్తింపజేస్తారు.

**వాస్తవికత నిర్ధారణకు ముందస్తు ఆడిట్**

రుణ ఖాతాల్లో ఉన్న వాస్తవికతను నిర్ధారించేందుకు సహకార శాఖ సంచాలకుడు, రిజిస్ట్రార్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ముందస్తుగా శాంపిల్ ప్రీ ఆడిట్‌ను చేపట్టి వ్యవసాయ సంచాలకునికి నివేదించాలి. ఈ పథకం కింద లబ్ధి పొందిన ప్రతి రైతు బ్యాంకు ఖాతాను ఆర్‌బీఐ, నాబార్డుల నిబంధనల మేరకు చట్టబద్ధ, ప్రత్యేక ఆడిటర్ల ద్వారా ఆడిట్ చేయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది.

**సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం**

రుణమాఫీ పథకానికి సంబంధించి రైతుల సందేహాలు, ఇబ్బందులను పరిష్కరించడానికి వ్యవసాయ సంచాలకులు ఒక పరిష్కార విభాగాన్ని ఏర్పాటు చేస్తారు. రైతులు తమ సమస్యలను వెబ్ పోర్టల్‌లో, లేదంటే మండల స్థాయిలోని సహాయ కేంద్రాల్లో తెలియజేయాలి. ప్రతి అభ్యర్థనను సంబంధిత అధికారులు 30 రోజుల్లోపు పరిష్కరించి, దరఖాస్తుదారునికి తెలియజేస్తారు.

**వీరికి వర్తించదు**

రైతు రుణమాఫీ పథకం... స్వయం సహాయ సంఘాలు, ఉమ్మడి రుణ బృందాలు, రైతుమిత్ర గ్రూపులు, కౌలుదారుల తీసుకున్న అప్పులకు వర్తించదు. కంపెనీలు, ఫర్మ్ వంటి సంస్థలకు సైతం వర్తించదు.

**కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం-కిసాన్ యోజన**

మినహాయింపులను, రాష్ట్ర ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న డేటాను... ఈ పథకాన్ని వీలైనంత ఆచరణాత్మకంగా అమలు చేయడానికి పరిగణనలోనికి తీసుకోవాలి.

**ప్రతి బ్యాంకులో నోడల్ అధికారి**

రుణమాఫీ అమలు అధికారిగా వ్యవసాయ కమిషనర్ ఉంటారు. పథకం అమలుకు ఎన్‌ఐసీ సహకారం తీసుకుంటారు. ప్రతి బ్యాంకులోనూ ఒక నోడల్ అధికారిని నియమిస్తారు. ఆయన బ్యాంకులకు, వ్యవసాయ శాఖ సంచాలకులకు, ఎన్‌ఐసీకి మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. నోడల్ అధికారులు తమ బ్యాంకు రుణాల డేటాపై డిజిటల్ సంతకం చేయాలి. ప్రతి బ్యాంకు తమ కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్(సీబీఎస్) నుంచి సేకరించిన డేటాను ప్రభుత్వానికి సమర్పించాలి. రైతుల అర్హత, పంట రుణ ఖాతాలపై వాస్తవ సమాచారమే ఇవ్వాలి. బ్యాంకులు సమర్పించిన రైతు రుణఖాతాలోని ఆధార్‌ను, పాస్‌బుక్ డేటాబేస్‌లో ఉన్న ఆధార్‌తో, పీడీఎస్ డేటాబేస్‌లో ఉన్న ఆధార్‌తో పోల్చి చూడాలి. దీనికి సంబంధించిన జాబితాపై డిజిటల్ సంతకాలు సమర్పించాలి. దీనిపై ఎవరి పేర్లయినా తప్పుగా జత చేసినా, తొలగించినట్లు ఫిర్యాదు వచ్చినా వ్యవసాయ సంచాలకులు, ఎన్‌ఐసీ తనిఖీ చేస్తాయి. ఎవరైనా రైతులు తప్పు సమాచారం ఇచ్చినట్లు తేలినా, మోసపూరితంగా పంట రుణాన్ని పొందినా, అనర్హులని తేలినా వారు పొందిన రుణమాఫీ మొత్తాన్ని ప్రభుత్వానికి తిరిగి చెల్లించాలి. ఈ మొత్తాన్ని రికవరీ చేయడానికి చట్ట ప్రకారం వ్యవసాయ సంచాలకునికి అధికారం ఉంటుంది.

# ఇంద్రావతి నుంచి కావేరికి నీటి ఎత్తిపోత

మొదటిపేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

జాతీయ నదుల అనుసంధాన ప్రాజెక్టులో గోదావరి-కావేరి లింక్-2 కింద జాతీయ నీటి అభివృద్ధి సంస్థ(ఎన్‌డబ్ల్యూడీఏ) కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చింది. గోదావరి నుంచి నేరుగా కావేరికి నీటిని తరలించకుండా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఇంద్రావతి నదిపై బ్యారేజీలు నిర్మించి అక్కడి నుంచి తరలించాలని ప్రతిపాదించింది. సోమవారం ఎన్‌డబ్ల్యూడీఏ 74వ సాధారణ సమావేశం దిల్లీలో జరిగింది. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఎన్‌డబ్ల్యూడీఏ డైరెక్టర్ జనరల్ భూపాల్ సింగ్ పాల్గొన్నారు. సంస్థలో సభ్యులైన రాష్ట్రాలు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నాయి. తెలంగాణ నుంచి నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్, అంతర్రాష్ట్ర జలవనరుల విభాగం ఇంజినీర్లు పాల్గొన్నారు. గోదావరి నుంచి ఛత్తీస్‌గఢ్ వినియోగించుకోని 148 టీఎంసీల నీటిని తీసుకునే పాయింట్‌పై తెలంగాణ పలు సందేహాలు వ్యక్తం చేయడంతో దీనిపై మరోమారు అధ్యయనం చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. ఇచ్చంపల్లి నుంచి నీటిని తీసుకోవాలని భావిస్తున్నప్పటికీ ప్రత్యామ్నాయాలనూ పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. ఇంద్రావతి నుంచి తీసుకోవాలా.. ఇచ్చంపల్లి లేదా సమ్మక్కసాగర్ నుంచా అనే విషయంలో కేంద్ర బృందం అధ్యయనం చేసి నివేదిక ఇస్తుందని.. ఆ తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని కేంద్రం స్పష్టం చేసింది. వచ్చే నెలలో అన్ని రాష్ట్రాలతో సాంకేతిక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపింది.

కృష్ణా ట్రైబ్యునల్ నివేదిక తర్వాతే సాగర్‌పై ముందుకు: తెలంగాణ గోదావరి నుంచి కావేరికి నీటిని తరలించే క్రమంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా వినియోగించుకోవడం వల్ల తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటాయి. సాగర్ ఎగువన ఉన్న శ్రీశైలం, జూరాల జలాశయాలపై అనేక ఎత్తిపోతల పథకాలు, ప్రాజెక్టులు ఆధారపడి ఉన్నాయి. వాటి కింద తాగు, సాగునీటికి ఇబ్బందులు వస్తాయి. సాగర్ ప్రాజెక్టు ఆపరేషన్ ప్రొటోకాల్‌నిర్ణయించాల్సి ఉంది. కృష్ణా జలాల పునఃపంపిణీపై ఇప్పటికే జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ విచారణ నిర్వహిస్తోంది. ట్రైబ్యునల్ తుది నివేదిక వచ్చిన అనంతరమే సాగర్‌పై నిర్ణయం తీసుకోవాలి. మరోవైపు, గోదావరి జలాల్లో 968 టీఎంసీల వినియోగానికి సంబంధించిన ప్రాజెక్టులు ఉన్నాయి. నదుల అనుసంధానంతో తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలగకుండా చూడాలి. పెండింగ్ అనుమతులకు సంబంధించి కేంద్రం క్లియరెన్స్ ఇవ్వాలి. రాష్ట్రం నుంచి జలాలు తరలిస్తున్న నేపథ్యంలో తెలంగాణకు 51 శాతం నీటి వాటా ఇవ్వాలి. ఇచ్చంపల్లి వద్ద బ్యారేజీ నిర్మిస్తే దిగువనే సమ్మక్క బ్యారేజీ ఉండటం వల్ల వరద నియంత్రణ క్లిష్టంగా మారుతుంది. ఫ్లడ్ రూటింగ్‌పై కేంద్రం పూర్తిస్థాయి అధ్యయనం చేపట్టాలి.

**బొల్లపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే మరింత మేలు: ఏపీ**

ఇచ్చంపల్లి నుంచి గోదావరి జలాల మళ్లింపుపై తెలంగాణ ఆక్షేపణ వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఇప్పటికైనా ఏపీ ప్రతిపాదనలపై దృష్టి సారించాలని కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ జల వనరులశాఖ హైడ్రాలజీ విభాగం సీఈ కుమార్ కోరారు. 'పోలవరం ప్రాజెక్టు నుంచి మళ్లింపు చేపట్టి సోమశిల-కావేరీలను అనుసంధానం చేయాలి. దీనివల్ల పెన్నా బేసిన్‌లో రైతులకు న్యాయం జరుగుతుంది. పోలవరం ఎగువన బొల్లపల్లి వద్ద రిజర్వాయర్ నిర్మిస్తే 300 టీఎంసీల జలాలను నిల్వ చేసుకునే వెసులుబాటు ఉంటుంది' అని ఏపీ పేర్కొంది. తమకు ఇచ్చే 16 టీఎంసీల కన్నా ఎక్కువ వాటా ఇవ్వాలని కర్ణాటక కోరగా.. మహానది-గోదావరి అనుసంధానం తర్వాత పరిశీలిస్తామని కేంద్రం తెలిపింది. తమ రాష్ట్రానికి కృష్ణా బేసిన్‌లో కేటాయింపు అవసరం లేదని, వేరే బేసిన్‌లో ఇవ్వాలని మహారాష్ట్ర సూచించింది. కావేరీ దిగువ ప్రాంతంలో కాలువల విస్తరణ ద్వారా చివరి ప్రాంతాలకు నీళ్లు అందుతాయని.. అనుమతులు ఇవ్వాలని తమిళనాడు కోరింది.తర్వాత పరిశీలిస్తామని కేంద్రం తెలిపింది. తమ రాష్ట్రానికి కృష్ణా బేసిన్‌లో కేటాయింపు అవసరం లేదని, వేరే బేసిన్‌లో ఇవ్వాలని మహారాష్ట్ర సూచించింది. కావేరీ దిగువ ప్రాంతంలో కాలువల విస్తరణ ద్వారా చివరి ప్రాంతాలకు నీళ్లు అందుతాయని.. అనుమతులు ఇవ్వాలని తమిళనాడు కోరింది.

# స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపునకు కార్యాచరణ

మొదటిపేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

:కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా రాష్ట్రంలో స్థానిక సంస్థలకు త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుదల కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. స్థానిక ఎన్నికలపై సోమవారం సచివాలయంలో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, మాజీ మంత్రి జానారెడ్డి, సీఎం సలహాదారు నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, సీఎస్ శాంతికుమారి, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, పంచాయతీరాజ్ కార్యదర్శి లోకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణ, రిజర్వేషన్ల పెంపుపై చర్చించారు. ఇప్పటికే కులగణన నిర్వహణకు ఆమోదం తెలిపినందున.. దాని ఆధారంగా ఎన్నికలు జరిపేందుకు ఎంత సమయం పడుతుందని రేవంత్ అధికారులను ప్రశ్నించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన జనగణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉందని.. దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కులగణన చేపడితే కనీసం ఐదున్నర నెలల సమయం పడుతుందని అధికారులు వివరించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికల వరకు అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో దాఖలైన కేసులు, వాటి తీర్పులు, పర్యవసానాలను మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు ఇప్పటివరకు అనుసరించిన విధానాలపై కాలక్రమ పట్టిక రూపొందించాలని, ఏవైనా సందేహాలుంటే జానారెడ్డితోపాటు పంచాయతీరాజ్‌శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వొకేట్ జనరల్‌తో చర్చించాలని సీఎం సూచించారు. మిగతా రాష్ట్రాలు రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న విధానాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. త్వరగా ఆయా అంశాలపై నివేదిక రూపొందిస్తే శాసనసభ సమావేశాలకు ముందే మరోసారి భేటీ అయి ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకుందామని తెలిపారు.

# ప్రాణాలు పోయాయనే అనుకున్నా



మొదటిపేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

వాషింగ్టన్, మిల్వాకీ: కాల్పుల శబ్దం వినగానే తన ప్రాణాలు పోయాయనే అనుకున్నానని, అదృష్టం కలిసిరావడం వల్లనో.. దేవుని కృప కారణంగానో బతికి బయటపడ్డానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. పెన్సిల్వేనియాలో సభలో తనపై కాల్పుల ఘటన తర్వాత ఆయన- రిపబ్లికన్ పార్టీ జాతీయ సదస్సులో పాల్గొనేందుకు విమానంలో మిల్వాకీకి ప్రయాణిస్తూ 'న్యూయార్క్ పోస్ట్' దినపత్రికతో మాట్లాడారు. కాల్పుల తర్వాత మళ్లీ ఇలా అందరి ముందుకు వస్తానని అనుకోలేదని ఉద్వేగంతో చెప్పారు. "అసలు నేను మీ ముందు ఇలా ఉండేవాడినే కాదు. కాల్పుల ఘటనలో చనిపోవాల్సిన వాడినే. ఇదొక చిత్రమైన పరిస్థితి. ఇలాంటి దాడి అమెరికాలో జరగడం నమ్మశక్యంగా లేదు. కాల్పుల శబ్దాలు వినగానే ఏదో జరుగుతోందని అర్థమైంది. అంతా ఒక పీడకలలా ఉంది. అన్నింటికంటే అద్భుతమైన విషయం ఏంటంటే సభలో మాట్లాడుతూ నేను తల తిప్పడం. అదీ కచ్చితమైన సమయంలో. సరిగ్గా తూటాకు దొరకనంత స్థాయిలో. లేదంటే మాత్రం ఆ తూటా నన్ను సునాయాసంగా మట్టుబెట్టేదే. నాకు చికిత్స అందించిన వైద్యుడు కూడా ఇదే మాట చెప్పారు. ఇలాంటి కేసును ఎప్పుడూ చూడలేదని, ఇదో అద్భుతమని అన్నారు" అని వివరించారు. చెవిపై రక్తమోడుతూ పిడికిలి బిగించి నినదిస్తున్నట్లున్న తన ఫొటో గురించి ట్రంప్ మాట్లాడుతూ అది ఎన్నడూ చూడని అద్భుతమైన చిత్రమని అన్నారు. '..ఈ మాట చాలామంది ప్రజలు అంటున్నారు. నిజమే. ఎందుకంటే నేను చనిపోలేదు. అలాంటి అద్భుతమైన చిత్రం చిక్కాలంటే సాధారణంగా మనం చనిపోవాల్సి ఉంటుంది! నిజానికి కాల్పుల తర్వాత నేను ప్రసంగం కొనసాగించాలనే అనుకున్నాను. ఆసుపత్రికి వెళ్లాలని సీక్రెట్ సర్వీస్ విభాగం నాపై ఒత్తిడి చేసింది. ఘటనానంతరం అధ్యక్షుడు బైడెన్ నాకు ఫోన్‌చేసి మాట్లాడడం అభినందనీయం. అది చాలా బాగుంది' అని చెప్పారు. ఇకపై తనకు, బైడెన్‌కు మధ్య పోరు మరింత సభ్యమైన రీతిలో ఉంటుందన్నారు. గాయమైన కుడిచెవికి ట్రంప్ బ్యాండేజీ వేసుకుని ఉన్నారు. ఆ ఫొటో తీసేందుకు మాత్రం ఆయన సిబ్బంది అనుమతించలేదు. ట్రంప్‌ను పరీక్షించిన వైద్యులు సీటీ స్కాన్ తీసినా దానిలో ఎలాంటి తేడాలు కనిపించలేదు. సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ- ప్రస్తుత తరుణంలో పార్టీ శ్రేణులు, ప్రజలు మరింత ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. నిజమైన అమెరికా పౌరుల స్వభావాన్ని చాటుకునేలా బలంగా, కట్టుబాటుతో ఉండాలని, దుష్టశక్తులది పైచేయి కానివ్వకూడదని అన్నారు. ట్రంప్ ఏమాత్రం స్థైర్యం కోల్పోలేదని ఆయన అనుచరులు చెబుతున్నారు. రాజకీయ హింస తగదు: బైడెన్ ట్రంప్‌పై హత్యాయత్నం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఓవల్ ఆఫీసు నుంచి జాతినుద్దేశించి ప్రసంగించారు. 24 గంటల వ్యవధిలో మూడుసార్లు ఆయన ఇలా మాట్లాడారు. హింస దేనికీ సమాధానం కాదని, ఈ తరహా ఘటనలు పునరావృతం కావడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని చెప్పారు. రాజకీయ వేడి రాజుకోవడం సహజమని, అది శ్రుతి మించకుండా అన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

విజేత
మంగళవారం జూలై 16,2024

## అధిక వర్షాలు కారణంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డి ఎం హెచ్ ఓ డాక్టర్ శశికళ



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
జోగులాంబ గద్వాల జిల్లాలో అధిక వర్షాలు పడుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ తెలిపారు . జిల్లాలో కురుస్తున్న వర్షాలకు గ్రామ పట్టణ ప్రాంతాల్లో దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్ వ్యాధుల వ్యాధులతోపాటు వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధు లు ఇన్ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్ ఏ. ఈ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయని ఈ వ్యాధులు బారిన అన్నీ వయసుల వారు పడుతుంటార ని కానీ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుందని అందరూ ఇళ్లలో ఆహార పదార్థాలపై మూతలు ఉంచుకోవాలని నీటిని కాచి వడపోసి త్రాగాలని పరిశుభ్రతను పాటించాలని, భోజనానికి ముందు మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన అనంతరం సబ్బుతో చేతులు కడుకోవాలని డాక్టర్ శశికళ సూచించారు. జిల్లా నందు ఓఆర్ఎస్ డిపోలను ఏర్పాటు చేసి అత్యవసర మందులతో ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది,ఆశా కార్యకర్తలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారులు సిబ్బందితో ఏ ఎన్ ఎం లు, హెల్త్ సూపర్వైజర్లతో ,ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి, ఎవరికైనా వైద్య ఇబ్బందులు ఉన్న వారిని తక్షణమే 108 సహాయంతో జిల్లాకు పంపాలని సూచించారు.

## ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి (48) ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వరులు, నర్సింగరావు లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికి అప్పుడు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కందర్ పల్లి అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని కందర్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పిల్లలచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అంగన్వాడి పరిసరాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అంగన్వాడి మేడం విజయలక్ష్మి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల తర్వాత తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఫ్రీ ప్రైమరీ క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యాయులు వెంకటేష్, గర్భిణిలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అయినా పూర్ గ్రామపంచాయతీ వాటర్ ప్లాంట్ ను ప్రజలకు అందుబాటులోకి తేవాలి

### వాటర్ ప్లాంటును ప్రారంభించాలని గ్రామపంచాయతీ ముందు ధర్నా

### పంచాయతీ కార్యదర్శి మెమోరండం



అక్షర విజేత, కొమురవెల్లి:
అయినాపూర్ గ్రామంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ వాటర్ గత కొద్ది నెలల నుంచి మూసి వేయించారు కావున గ్రామపంచాయతీ నిబంధన వలి ప్రకారం ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఎం అయినాపూర్ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందు ధర్నా చేసి గ్రామపంచాయతీ కార్యదర్శి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తేలు ఇస్తారి, పుల్లంపల్లి సాయిలు మాట్లాడుతూ గ్రామంలో కొద్ది నెలల నుండి వాటర్ ప్లాంట్ ను ము వేసినారు కావున ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామపంచాయతీకి వనరుగా ఉండే వాటర్ ప్లాంట్ ను పంచాయితీ చట్టం ప్రకారం ప్రజలకు రెండు రూపాయలకే నీళ్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుంది వీధిలైట్లు ఏర్పాటు లేనిపక్షంలో గ్రామ ప్రజలను ఏకం చేసి మరో పోరాటానికి సిద్ధం చేయాల్సింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, కానువుల రాజ, సున్నం యాదగిరి, సుక్క ఎల్లయ్య, దండు శంకర్, ప్రభాకర్, మహేష్, ఎండి బంగిరి, శీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవ లక్ష్యాలను వంద శాంతం సాధించాలి జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్






అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటి అందరిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. భావితరాల మనుగడకు మొక్కలు నాటి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పచ్చదనం పెంపొందించడం కోసం ప్రజలందరూ భాగస్వాములై మొక్కలు నాటాలన్నారు.ఈ సందర్భంగా 15 లక్షల మొక్కలు నాటేందుకు జోగులాంబ గద్వాల్ జిల్లాకు లక్ష్యంగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గ్రామలకు 2.8 లక్షల మొక్కలను ఇప్పటికే పంపిణి చేయాడం జరిగిందని, అన్ని గ్రామ మండల స్థాయిలో ఎం.పి.డి.ఓ లు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 35 శాతం మొక్కలు నాటడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జులై, ఆగస్టు మాసాలలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, ఈ రెండు నెలలో వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను సాధించే విధంగా మొక్కలు నాటి అట్టి మొక్కలను సంరక్షించాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు భాధ్యతగా మొక్కలు నాటలన్నారు. ఆలోచన బాగున్నా ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవని, నాటిన ప్రతి మొక్కను ఎంతో బాధ్యతతో సంరక్షించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వర్లు, నర్సింగ రావు , జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయం ఎదుట కండ్ల గంతలు కట్టుకొని బిజెపి నాయకుల నిరసన



అక్షరవిజేత, ముస్తాబాద్
ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ అధికారులు ఫోటో కాల్ పాటించలేదని తాసిల్దార్ కార్యాలయం ముందు బీజేపీ నాయకులు కండ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. శనివారం రోజున మండలంలో ప్రభుత్వ అధికారికంగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చేపట్టింది. ఇక్కడ వేసిన ఫ్లెక్సీ పై కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటం లేకుండా అలాగే ప్రోటోకాల్ ప్రకారం ఫోటో ఎందుకు ఏర్పాటు చేయలేదని సంభందిత అధికారి తాసిల్దార్ ను నిలదీశారు. తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఫ్లెక్సీ లో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోటోని వేయకుండా అధికారులు అవమానం పరిచారు అని ప్రభుత్వ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని బాధ నరేష్ డిమాండ్ చేశారు. దీనికి కారణమైన తహసిల్దార్ బీజేపీ నాయకులు అడగగా ఇకముందు అటువంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని హామీ ఇవ్వడంతో నాయకులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి బాద నరేష,. ఓబిసి మండల అధ్యక్షులు చిగురు వెంకన్న, మండల బీజేవైఎం అధ్యక్షులు కుడుకల జనార్ధన్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు కళ్యాణ్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు చిట్టి శ్రీనివాసరావు, కరెడ్ల రమేష్ రెడ్డి గూడ బాల్రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు తిరుపతి యాదవ్, బిజెపి నాయకులు కస్తూరి కార్తీక్ రెడ్డి కోలా కృష్ణ గౌడ్, గున్నల రమేష్ గౌడ్, పిట్ల ఎల్లం శ్రీను, మద్దికుంట రమేష్, చీకోటి మహేష్, రంజిత్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మ మాట అంగన్వాడీ బాటలో కౌన్సిలర్ బాలమణి కృష్ణారెడ్డి



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ అంగన్వాడీ కేంద్రం లో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించరు. కౌన్సిలర్ పిసరి బాలమణి కృష్ణరెడ్డి మాట్లాడుతూ కార్యక్రమ ఉద్దేశం నేడు స్థానికంగా ప్రైవేట్ గా ప్లే స్కూల్ ఏర్పాటు చేసి అధిక ఫీజులు వాసులు చేసి పట్టి పీడిస్తున్న కమర్షియల్ విద్యా వ్యవస్థ గురి కాకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న అంగన్వాడి సెంటర్లకు బాల్ బడి పంపించడం వల్ల నైపుణ్యం గల టీచర్లు మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ఇస్తున్న పౌష్టికాహారం వినియోగించుకోని మహిళలు గర్భిణీస్త్రీలు,బాలింతలు బాలబాలికలు తీసుకోవడం వలన ఆరోగ్య భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించరు మరియు నూతనంగా చేరిన పిల్లలకు అన్నప్రాసన అక్షరాబ్యాసం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభావతి,శ్రీధర్ అంగన్వాడీ సూపర్ వైసర్ కే రేణుక టీచర్స్ కే సరిత, డి లలితబాయి తదితరులు పాల్గొన్నారు

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

అక్షర విజేత వాజేడు
ములుగు జిల్లా వాజేడు మండలంఅమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు సూచించారు. ఈ క్రమంలో భాగంగా ములుగు జిల్లా వాజేడు మండలం లోని కొప్పుసూరు గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని చిన్న పిల్లల తల్లిదండ్రులకు ఈ యొక్క కార్యక్రమం గురించి వివరించారు రెండున్నర ఏళ్ల పిల్లలను తప్పక అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పేద పిల్లలకు సైతం ప్రైవేటు తరహాలోని విద్యను ఉచితంగా అందించడమే ఈ యొక్క అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు అంగన్వాడి టీచర్ పార్వతి ఐకెపి సంఘ సభ్యులు సాధన పల్లి సంధ్య వివో ఏ, జయలలిత వివో ఏ, రమాదేవి తల్లులు రమాదేవి షర్మిల తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లలో చిక్కుకున్న వాహనం తాళ్లతో బయటికి తీసిన స్థానికులు



అక్షర విజేత కోట్ పల్లి :
కోట్ పల్లి ప్రాజెక్టు చూసేందుకు వచ్చిన పర్యటకుల తార్ వాహనం బురదలో చిక్కుకున్న సంఘటన కోట్ పల్లి పోలీస్ ఠానా పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు. హైదరాబాద్ నుంచి తార్వాహనంలో శ్రీకాంత్ రవి శ్రీధర్ లు ఆదివారం ప్రాజెక్టు చూసేందుకు వచ్చారు. రూట్ తెలియక చిన్న కాల్వవైపు వాహనాన్ని నడిపించడంతో బురదలో చిక్కుకుంది. దీంతో సోమవారం నాగసముందర్ గ్రామస్తులను పిలిపించుకొని తాడు సాయంతో వాహనాన్ని బయటకి తీశారు. ఎవరికి ఎలాంటి హాని జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# గల్ఫ్ లో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి



అక్షరవిజేత, ముస్తాబాద్
గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం కోసం ఈ బడ్జెట్ లో రూ.500 కోట్లు కేటాయించాలని గల్ఫ్ జెఏసి బృందం సోమవారం హైదరాబాద్ లో మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లను వేరు వేరుగా వినతి పత్రాలు అందించారు.గల్ఫ్ తదితర దేశాల లోని వలస కార్మికుల సంక్షేమం కోసం 'గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు (గల్ఫ్ బోర్డు) ఏర్పాటు చేయాలని, సమగ్ర ప్రవాస భారతీయుల విధానం (ఎన్నారై పాలసీ) ప్రవేశపెట్టాలనిగల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు గురించి స్పష్టమైన జీవో విడుదల చేయాలని, గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లిన వారి గురించి సమగ్ర సర్వే చేయించాలని, రేషన్ కార్డుల నుండి, ఓటర్ లిస్ట్ నుండి గల్ఫ్ కార్మికుల పేర్లు తొలగించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గల్ఫ్ సంఘాల నాయకులు దొనికెని క్రిష్ణ, మంద భీంరెడ్డి, గంగుల మురళీధర్ రెడ్డి, తోట ధర్మేందర్ తదితరులు గల్ఫ్ జెఏసి బృందంలో ఉన్నారు.

## శ్రీశైలం క్షేత్రపరిధిలో వివిధ ప్రదేశాలను పరిశీలించిన కార్యనిర్వహణాధికారి





అక్షరవిజేత, శ్రీశైలం :
శ్రీశైలం దేవస్థానం పరిధిలో బాహ్యవలయ రహదారి ఔటర్ రింగురోడ్డు,యాంఫీ థియేటర్, సారంగధరమఠం తదితర ప్రాంతాలను కార్యనిర్వహణాధికారి వారు సోమవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ వలయరహదారిలోని చుట్టు ప్రక్కల గల పిచ్చిమొక్కలను, బండరాళ్ళను తదితర వ్యర్థాలను తొలగించాలి. యాంపిథియేటర్ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేవిధంగా తీర్చిదిద్దాలన్నారు.ముఖ్యంగా పరిసరాలలో పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు.భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని బాహ్యవలయరహదారిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని భద్రతావిభాగాన్ని ఆదేశించారు. ఈ విషయములో స్థానిక పోలీసుశాఖవారి సహకారాన్ని తీసుకోవాలన్నారు. బాహ్యవలయరహదారి విభాగినిలలో సెంట్రల్ మీడియన్స్లో పచ్చదనాన్ని మరింతగా పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలోఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి.రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఐ/సి పి. చంద్రశేఖరశాస్త్రి, అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు కుంటలునింపి రైతాంగాన్ని ఆదుకోవాలి

### గోదావరి నీటితో రిజర్వాయర్ నింపాలి
### రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య వైఖరి
### పట్టించుకోకుంటే రైతులనుఏకం చేసి ఉద్యమిస్తా
### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



అక్షర విజేత, కొమురవెల్లి:
తపాస్ పల్లి రిజర్వాయర్ ను గోదావరి నీటితో నింపి కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కార్యకర్తలతో కలిసి పార్టీ ఆఫీస్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో లక్ష్మీనారాయణకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ గోదావరి నీటితో తపాస్ పల్లి రిజర్వాయర్ ను నింపి కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ పల్లి రిజర్వాయర్ ను నింపితే మద్దూరు, చేర్యాల, దూల్మిట్ట, కొమురవెల్లి మండలాల రైతులకు సాగు నీటి సౌకర్యం ఉందని తెలిపారు. వేలాది ఎకరాల్లో వరి నార్లు పోసుకున్న రైతులకు వర్షాలు లేక ఆందోళన చెందుతున్నారని రిజర్వాయర్ నీటితో కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపి రైతులను ఆదుకునే అవకాశం ఉన్న కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రైతులను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## శ్రీ చైతన్య స్కూల్ ఖమ్మం-3 లోటస్ బ్రాంచ్ నందు గ్రీన్ ఇండియా మిషన్ ప్రోగ్రాం



అక్షర విజేత ఖమ్మం టౌన్:-
గ్రీన్ ఇండియా మిషన్ ప్రోగ్రాం అనుసరించి స్కూల్ పరిసరాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం. అంటూ నినాదాలు ఇచ్చారు ప్రోగ్రాం అనుసరించి పాఠశాల విచ్చేసిన స్థానిక కార్పొరేట్ లక్ష్మీ మనోహర్ గారు మాట్లాడుతూ నేటి మొక్కలే రేపటి మహావృక్షాలు అని ప్రతి విద్యార్థి తన జీవితంలో కనీసం ఐదు మొక్కలు నాటి వాటి మహా వృక్షాలుగా పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ ర్ గారు ,డైరెక్టర్ శ్రీవిద్య మేడం గారు, డీ.జీ.ఎం చేతన్ గారు, కోఆర్డినేటర్ కృష్ణ రావు గారు, ప్రిన్సిపాల్ శ్రీదేవి మేడం గారు , డీన్ ప్రవీణ్ గారు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు వారి చిన్ని హృదయాలతో మొక్కల పెంపకం ఆవశ్యకతను గురించి వివరించారు. అనంతరం మొక్కల పెంపక ఆవశ్యకతను తెలియజేస్తూ ముస్తఫానగర్ పరిసరాల్లో ర్యాలీ నిర్వహించారు.

## శ్రీ ఉమా కేదారేశ్వర స్వామి ని దర్శించుకున్న రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి



అక్షరవిజేత, పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామ శివారులో ప్రముఖ దేవాలయంగా అల రారుతున్న శ్రీ ఉమా కేదారేశ్వర స్వామి వారిని సోమవారం రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు మాట్లాడుతూ దైవచింతనతో నిరంతరం భగవంతుని పూజించడం వల్ల సకల సంతోషాలు తో పాటు జీవన శైలిలో అద్భుత మార్పులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజశేఖర్ శర్మ, రామ్ శర్మ, శ్యాంసుందర్ శర్మ, భక్తులు ఏడుపాయల ఆలయ మాజీ చైర్మన్ పార్శ నర్సింలు గుప్తా, మాజీ డైరెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, ఎర్రం రవీందర్, బెజగం రవీందర్, యాబన్న,నారాయణ,హరికుమార్ సాయిబాబా,మహేందర్, దీపక్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితర భక్తులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



అక్షర విజేత పిట్లం.

కామారెడ్డి జిల్లా పిట్లం మండలం తిమ్మానగర్ గ్రామంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలో సుమారుగా గత 12 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా సేవలను అందించి బదిలీ పై వెళ్లిన సందర్భంగా బాలరాజయ్య , భూలక్ష్మీ, శ్రీనివాస్%శ్రీ% లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ మరియు ఉపాధ్యాయ బృందం గిరిజ, విజయ లక్ష్మి , నవనీత ,భవ్య గార్లు అందరు కలిసి శాలువా, మెమోంటో, పూల మాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సి నారాయణ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదని, ఎక్కడ విధులు నిర్వహించాల్సి వస్తే అక్కడ విధులను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కు ఘనంగా సన్మానం



అక్షర విజేత పిట్లం

తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ సోమవారం నాడు మొదటిసారిగా బాన్సువాడకు వచ్చిన సందర్భంగా ఆయనను పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం కృష్ణారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాసుల బాలరాజు సారధ్యంలో రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీస్ సంస్థ ను ఉన్నత శిఖరాకులకు తీసుకెళ్లి రాష్ట్రంలోనే ఉన్నతమైన స్థాయికి రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీ సంస్థను బాలరాజు తీసుకెళ్తారని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్ కాంగ్రెస్ నాయకులు శపథం రెడ్డి, గుల్లని సాయిలు సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి గూడ నుండి రాజాపూర్ రహదారి పనులకు శంకుస్థాపన







అక్షర విజేత జడ్చర్ల..

సోమవారం రోజు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల కేంద్రము లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి , ఎంపి, ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంగారెడ్డి గూడ నుండి రాజాపూర్ మండల కేంద్రానికి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మిడ్జిల్ మండలం లోని కొత్తపల్లి నుడి కొత్తూరు వరకు, బాలానగర్ నుండి గంగాపూర్ వరకు బిటి రోడు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డి కె అరుణ, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే శ్రీ అనిరుధ్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూధన్ రెడ్డి, మహబూబ్ నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, ఎస్పీ శ్రీమతి డి జానకి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆర్ బాలా త్రిపుర సుందరి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు కొరకు శంకుస్థాపన..పాలమూరు ఎంపీ డీకే అరుణ..



అక్షర విజేత జడ్చర్ల..

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలోని నవబుపేట మండల కేంద్రం నుండి తిరుమలపూర్ గేట్ వరకు పాలమూరు ఎంపీ డీకే. అరుణ బీటీ రోడ్డుకొరకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ సభ్యురాలు డీకే. అరుణమ్మ కి నవాబుపేట మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు కమ్మరి లక్ష్మీ శాలువాగప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఆర్. బాలత్రిపుర సుందరి,బీజేవైఎం నవాబుపేట్ మండల అధ్యక్షులు బుడ్డోళ్ల ఆంజనేయులు, బిజెపి మండల అధ్యక్షులు గవిడ్ల రాజు, జీఎస్. రామకృష్ణ, జిల్లా మెంబర్స్ పసుపుల యాదన్న, లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు డాక్టర్ శివాజీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మేన పెద్ద పెద్దన్నకుటుంబానికి రక్షణ కల్పించాలి






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తన పొలం కు వెళ్లే దారిలో రోడ్డు వేసి ఇబ్బంది పెడుతున్నారని న్యాయం కోసం కోర్టును ఆశ్రయించగా తనపై హత్యాయత్నంకు యత్నించిన వారిపై చ ర్యలు తీసుకుని న్యాయం చేయాలని బొమ్మెన పెద్ద పెద్దన్న భార్య సీపీని కోరారు. సోమవారం పోలీసు కమిషనర్ కార్యాలయంలో సీపీకి కలిసి తన గోడును వెల్లబోసుకున్నారు. నందిపేట్ మండలం తల్వేద గ్రామానికి చెందిన బొమ్మేన పెద్ద పెద్దన్న అనే రైతు మాదిగ కులానికి చెందిన వ్యక్తి పొలం కు వెళ్లే దారి విషయంలో గొడవకై గత కొన్ని సంవత్సరాలుగా ఇతని పొలం లోంచి రోడ్డు వేసి ఇతన్ని చాలా ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయంపై న్యాయం కోసం కోర్టును ఆశ్రయించారు. పోలీసులు ఎఫ్ఐఆర్ నం:52/2023 25.3.2023 నమోదు చేసి, చార్జ్ షీట్ చేయకుండా వదిలేశారు. కొన్ని రోజుల క్రితం బొమ్మన పెద్దన్న పొలంలో ఉన్నటువంటి బోరు బావిలో 25.6.2024 రోజున రాళ్ళు వేసి,పంటవేయనియకుండా తనను మానసికంగా అతను ఇబ్బంది పడేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని విషయమై పోలీసులను సంప్రదించినా కానీ జీరో ఎఫ్ ఐ ఆర్ చేసి వాళ్ళని మళ్లీ వదిలేశారు. ఇప్పుడు అవుల్దపురం సాయి రెడ్డి అనే వ్యక్తి ప్రోత్సాహంతో నలుగురు కురుమే కులానికి చెందిన వ్యక్తులు బొమ్మెన పెద్దపెద్దన్న పై దాడి చేసి హత్య చేయడానికి ప్రయత్నించారు. ఈ దాడిలో బొమ్మన పెద్ద పెద్దన్న పక్కటెముకలు తొమ్మిది చోట్ల , వెన్నుముక రెండు చోట్ల విరిగి చికిత్స పొందుతున్నాడు. దీంతో పోలీసులకు కంప్లయింట్ చేయగా పోలీసులు నలుగురి పై కేసు నమోదు చేశారు. కానీ ఈ హత్య యత్నానికి కారణమైన అవుల్ధపురం సాయా రెడ్డి పేరు ఫిర్యాదులో చేర్చితో అతని పేరు తీసుకోలేదని, 07-07-2024 రోజున ఏసీపీ కార్యాలయంలో విచారణ కొరకు తల్వేధ గ్రామానికి రావడం జరిగింది, దీనికి కారణం సాయ రెడ్డి అని చెపితే అతని పేరు చెప్పకు అని అందరి ముందు బెదిరించారని, రికార్డు స్టేట్మెంట్ చేయగా అతని పేరు చెప్తే కట్ చేశారని కావున ఈ దాడి కి కారణమైన ఆవుల్ధపురం సాయారెడ్డి పై కేసు నమోదు చేయాలని సీపీని కోరారు. తమ భర్తపై హత్యకు యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# వారహి అమ్మవారి దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని కోటగల్లి బంగారు మైసమ్మ ఆలయం లో గత తొమ్మిది రోజులుగ వారహి అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభావంగా నిర్వహించారు. సోమవారం చివరి రోజు వారహి అమ్మ వారి అభిషేకం, అర్చన, హారతి, పూర్ణాహుతి, కార్యక్రమన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ చేతుల మీదగా జరిపించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ ఆషాడ మాసం లో కోటగల్లీ లోని వారహి అమ్మ వారి నావరాత్రి ఉత్సావాలు నిర్వహిస్తున్న చింతకాయల రాజేందర్ , కమిటీ సభ్యుల కు శుభాకాంక్షలు తెలుపుతు అమ్మ వారి ఆశీర్వాదం ఇందూరు నగర ప్రజలందరి పై ఉండలని ప్రజలందరు సుఖ సంతోషాలతో అష్టఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మ వారికీ మొక్కలు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు అంతరెడ్డి దేవేందర్,ఆలయ కమిటీ కన్వీనర్ ధర్మాపురి,కార్తీక్, హరీష్ రెడ్డి, సుగంధం హరీష్,భాస్కర్, సతీష్, ఆనంద్, రాకేష్, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రికార్డ్ అసిస్టెంట్ తెడ్డు ప్రశాంత్ మరణం చాలా బాధాకరం సదాశివ నగర్ మండల్ రెవెన్యూ స్టాఫ్






**అక్షర విజేత కామారెడ్డి బ్యూరో**
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ స్టాప్ తాడ్వాయి మండల్ రికార్డ్ అసిస్టెంట్ తెడ్డు ప్రశాంత్ మరణం చాలా బాధాకరమని అతని ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ రెండు నిమిషాల పాటు సదాశివ నగర్ మండల్ రెవెన్యూ స్టాంప్ మౌనం పాటించారు

## పదవి విరమణ చేసిన హెూమ్ గార్డు సిబ్బందికి వీడ్కోళ్ళు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ హెూమ్ గార్డ్సు విభాగంలో పదవి విరమణ వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. విరమణ చేసిన సిబ్బందికి సోమవారం పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ శాలువలతో సత్కరించి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. హెూమ్ గార్డు వి. గంగారెడ్డి నెంబర్ 83 హెూమ్ గార్డు శాఖలో " పదవి విరమణ " పొందినారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ ల్మేశ్వర్ సింగెనవార్ మాట్లాడుతూ ఎలాంటి రిమార్కు లేకుండా పదవివిరమణ చేయడం ఎంతో గోప్ప విషయమని, మీరు డిపార్టుమెంటలు చేసిన సేవలు ఎంతోఘననీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని మీరు , మీ కుటుంభ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోళ్లు సందర్భంగా అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ ) శంకర్ నాయక్, రిజర్వు ఇన్స్పెక్టర్ ( హెూమ్ గార్డు విభాగం ) హెచ్. సతీష్, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## ప్రజావాణికి 91 ఫిర్యాదులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరందు, డీఆర్డీఓ సాయగౌడ్, డీపీఓ చక్రవర్తుల తరుణ్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇందూర్ గడ్డ పై కాషాయ జెండా ఎగురడం కార్యకర్తల విజయం

## బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పడి పనిచేసి ఇందూర్ గడ్డ పై కాషాయ జెండా ఎగురావేసిన ఘనత కార్యకర్తలకే ఈ విజయం దక్కుతుందని అన్నారు.భారతీయ జనతా పార్టీ నిజామాబాదు జిల్లా కార్యవర్గసమావేశం నగరంలో శ్రావ్య గార్డెన్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ ధర్మపురి అరవింద్, ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలిచినం, ఎంపీ గెలిచినం రేపు జరగబోయే స్థానిక ఎన్నికలు కూడా గేలిస్తేనే బిజెపి పాలన అంటే ఎలా ఉంటుందో ప్రజలకు తెలుస్తుందని బిజెపి దమ్ము ఏంటో ఈ ముఖ్యమంత్రి రేవంత్ కి తెలిసోస్తదని అన్నారు. గ్రామాలల్లో వార్డ్ మెంబెర్ దగ్గర నుండి, నగరంలో మేయర్ వరకు అన్నిటిని మనమే గెలవాలని గెలవాలి అంటే ఇక్కడ కూర్చున్న ప్రతి కార్యకర్త మరో యుద్ధానికి సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. నాయకులుగా ప్రజాలకు సేవ చేసే అవకాశాన్ని బిజెపి కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అసెంబ్లీ లో బిజెపి, బిఆర్ఎస్ ఒకటి అనే దుష్ప్రచారం చేసి ఆరు గ్యారంటీలతో, ఐదు డిక్లరేషన్లతో 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని,రేవంత్ 100 రోజుల్లో ఇచ్చిన గ్యారంటీలు అమలు చేస్తానని 200 రోజులు గడుస్తున్న హామీలు నెరవేర్చకుండా దేవుళ్ళ పైన ఓట్లు పెడుతు కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు. వరంగల్ భద్రకాళి అమ్మవారి సాక్షిగా రైతు డెక్లరేషన్ ప్రకటించి రైతన్నలను నిండా ముంచింది కాంగ్రెస్ రేవంత్ సర్కార్ అన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15000,రైతు కూలీలకు 12000,వరి పంటకు బోనస్ 500 రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, సోనియా జన్మదినం డిసెంబర్ 9న 2లక్షల రుణమాఫీ అని చెప్పి ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్కటి అమలు చేయకుండా రైతన్నల ఉసురు పంచుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్ 23%నుండి 42% కి పెంచుతామన్నా హామీని అమలు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు అయితుందని ఇప్పటివరకు నియోజకవర్గాలకి ఇచ్చింది గాడిద గుడ్డని తెలంగాణలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలం ఉన్నామని, ఖచ్చితంగా అసెంబ్లీలో ప్రశ్నిస్తాం, నిలదిస్తాం కొట్లాడుతాం అన్నారు. గ్యారంటీలు, డిక్లరేషన్లు హామీలు అమలు చేసే వరకు విడిచిపెట్టాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,జిల్లా నాయకులు మండల అధ్యక్షులు కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా (బాలికల) రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, కామారెడ్డి యందు మాన్‌సూన్ మెడికల్ క్యాంపు.

**అక్షర విజేత కామారెడ్డి బ్యూరో**
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా (బాలికల) రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, కామారెడ్డి యందు మాన్‌సూన్ మెడికల్ క్యాంపు ను హెల్త్ సూపర్‌వైజర్ డాక్టర్ జి. హరిణి సహకారంతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సి. అనిత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ మారుతి, డాక్టర్ అయేషా మరియు వైద్య సిబ్బంది మా కళాశాలకు రావడం జరిగింది. ఈ శిబిర%శీ% లో భాగంగా డాక్టర్ మారుతి గారు మాట్లాడుతూ, వర్షాకాలం లో సంభవించే వ్యాధుల వాళ్ళ విద్యార్థినులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, క్రిమి కీటకాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ మారుతి, డాక్టర్ అయేషా మరియు వైద్య సిబ్బంది మా కళాశాలకు రావడం జరిగింది. ఈ శిబిర%శీ% లో భాగంగా డాక్టర్ మారుతి గారు మాట్లాడుతూ, వర్షాకాలం లో సంభవించే వ్యాధుల వాళ్ళ విద్యార్థినులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, క్రిమి కీటకాలు, దోమలు రాకుండ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ హెల్త్ సూపర్ విజన్ డాక్టర్ జి. హరిణి, ఎన్ ఎస్ ఎస్ వైస్ ప్రిన్సిపాల్ హెల్త్ సూపర్ విజన్ డాక్టర్ జి. హరిణి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సి. అనిత కళాశాల అధ్యాపక బృందం మరియు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.



# భూనిర్వాసితుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ని కలిసిని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

### రైతులు అధైర్య పడవద్దు నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
సోమవారం నాడు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో రిజినల్ రింగ్ రోడ్ భూనిర్వాసితులతో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, నర్సాపూర్ %=ఖా% జగదీశ్వర్ రెడ్డి లతో నర్సాపూర్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నర్సాపూర్ కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో రీజినల్ రింగ్ రోడ్డు వల్ల రైతులు రైతులు పడుతున్నా బాధలు కలెక్టర్ కి వివరించారు. గతంలో రెడ్డిపల్లి గ్రామంలో మొదటగా కాలేశ్వరం ప్రాజెక్టుకు హైటెన్షన్ వైర్లులకు, కొండపోచమ్మ కాలువ ల కొరకు భూములు కోల్పోయినారన్నారు. ప్రస్తుతం ఇప్పుడు రింగ్ రోడ్డు మూలంగా పూర్తిస్థాయిలో భూమిని కోల్పోవాల్సి వస్తుందని కలెక్టర్ కి వివరించారు. రిజినల్ రింగ్ రోడ్ వల్ల పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. రైతులు ఎవరు ఆధైర్య పడవద్దని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు తగినంత నష్టపరిహారం చెల్లించేంతవరకు రైతుల పక్షాణ ఉంటామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, కోల్చారం మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్, వెంకట్రామిరెడ్డి, మధుసుధన్, నర్సాపూర్ మండల ఓబీసీసెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్,రవి, నిరంజన్, శేఖయ్య, సత్యనారయణ, దయాకర్, నగేష్,రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డిని సన్మానించిన పాపన్నపేట కాంగ్రెస్ నాయకులు

**అక్షరవిజేత, పాపన్నపేట**
తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డిని పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం హైదరాబాదులోని హాకా భవన్ లో పిసిసి రైతు కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఘన సన్మానం చేశారు.పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్ జిల్లా రైతు కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి, పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, మండల కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు శేరి శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరూరు శంకర్,మధుసూదన్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి కి శాలువాలు కప్పి, పూలమాలు వేసి ఘనంగా సన్మానించారు.



# దేశంలోనే హరితహారం లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిపిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దే

## మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి





అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని దోన్ పాల్ గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమం ప్రారంభ నేపాధ్యంలో దోన్ పాల్ గ్రామంకు విచ్చేసి, గ్రామంలో మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తో పాటు అటవీశాఖ అధికారులతో పాటు, గ్రామస్తుల తో, విద్యార్థిని, విద్యార్థులతో కలిసి వనమోత్సవంలో భాగంగా సోమవారం మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీయల కచ్చితంగా పార్టీల కచ్చితంగా గతంలో మాదిరిగా హరితహారం లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి సంరక్షించాలని ఆయన అన్నారు. మొక్కలు పెంచడం వల్ల పచ్చదనం నెలకొంటుందని, వర్షాలు బాగా కురుస్తాయని, కాలుష్యం సైతం నివారణ జరుగుతుందని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. అన్యోన్యంగా తెలంగాణలో పల్లెల్లో పట్టణాల్లో పచ్చదనం హరితహారం లో భాగంగా ఎక్కడ చూసినా కనిపిస్తుందన్నారు. తెలంగాణలో మరో రెండు శాతం మొక్కలను పెంచితే గ్లోబల్ వార్మింగ్ కట్టడికి ఆస్కారం ఉందన్నారు. తెలంగాణలో చేపట్టిన హరితహారంను ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాలు సైతం అమలు చేస్తున్నాయని మంత్రి బాల్కొండ ఎమ్మెల్యేఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట కార్యక్రమంలో ఎఫ్డిఓ ఫారెస్ట్ అధికారి భవాని శంకర్, ఎఫ్ ఆర్ ఓ ఫారెస్ట్ అధికారి రవీందర్, మరియు బి. ఆర్ .ఎస్. మండల, మోర్తాడ్ తాజా మాజీ సర్పంచ్ భోగ ధరణి ఆనంద్, జడ్పిటిసి బద్దం రవి, పార్టీ మండల అధ్యక్షులు కల్లెడ ఏలియా, గ్రామ,నాయకులు కార్యకర్తలు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని నగరపాలక సంస్థ జోన్-4 లో గల కంటేశ్వర్ వాటర్ ట్యాంక్ వద్ద కొనసాగుతున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం తనిఖీ చేశారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన విషయం విదితమే. అయితే పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు పొందలేకపోతున్న అర్హులైన వారికి లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ సేవా కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. దరఖాస్తుదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్నచిన్న లోపాలను సవరించి, పరిష్కారానికి ఆస్కారం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక సమస్యలతో కూడిన దరఖాస్తుల సమగ్ర వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అర్జీదారులతోమర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తిక్ తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన సునీల్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం ముప్కాల్ మండలంలోని పలు గ్రామాలలో బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం మండలంలోని ముప్కాల్ వేంపల్లి గ్రామానికి చెందిన రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాజు తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వైద్య నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన ముత్యం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలు కాగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రమైన ముప్కాల్ గ్రామానికి చెందిన రవి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన గోపిడి రాజిరెడ్డి మామ పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్నా విషయాన్ని తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. అదే కొత్తపల్లి గ్రామానికి చెందిన వీ.ఆర్.ఏ. నాగేంద్ర తల్లి అనారోగ్యంతో మృతి చెందడం వల్ల వారి కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించారు. మెండోరా మండలం చాకిరాల గ్రామానికి చెందిన గోవింద్ నర్సారెడ్డి తల్లి అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. అంతేకాకుండా పరామర్శించిన బాధితకుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించి, ధైర్యంగా ఉండాలని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు, ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సూచించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ఆయా మండలాల, గ్రామాల కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..! పెరిగిపోతున్న సీజనల్ వ్యాధులు..!

**-ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడకుండా కనీస చర్యలు చేపట్టాలి**

**-ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కు వినతి.**




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి మున్సిపాలిటి అధికారుల నిర్లక్ష్యంతో సీజనల్ వ్యాధులు ప్రలోభానికి గురవుతున్నామని. సోమవారం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్కు వినతిపత్రాన్ని అందించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదో వార్డు ఇందిరకాలని, బాలానగర్ ప్రజలు గోపాల్పేట్ రోడ్డులో గల ఎర్రకుంట నందు వర్షపు నీరు పొంగి కాలనీలలోని డ్రైనేజీలకు కలిసి వున్నందున వర్షాకాలంలో ఎర్రకుంట ఎఫ్టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్)కు చేరుకొని పొంగి నాలాల ద్వారా డ్రైనేజీలకు చేరి బయటకు వెళ్ళిపోతు కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేని పరిస్థితులు వుండెను. కానీ రోడ్డు విస్తరణలో భాగంగా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా విస్తరణలోని మట్టిని తెచ్చి కుంట నాలాల దగ్గర వెయడంలో నాలాలు మూసుకుపోయి కుంట నీరు సాఫీగా వెళ్ళకుండా మొత్తం డ్రైనేజీలలో కలిసి మురుగునీరు ఇండ్లమద్యలకు చేరి తీవ్ర దుర్వాసన కలుగుతున్నది. విషపురుగుల బెడద ఎక్కువగా అయ్యింది. పాములు, దోమలు, ఈగలు, పిచ్చిమొక్కలు, జమ్ముగడ్డి, కంపచెట్లు, పెరిగి ఇక్కడ మురికి కూపంగా మారిపోయింది. పలుమార్లు మున్సిపల్ అధికారుల మున్సిపల్ కమీనషర్ కి, టౌన్ప్లానింగ్ ఇంజనీర్గారికి, శానిటేషన్ అదికారికి ఫిర్యాదు చేయగా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఉన్న ద్వంసం చేసిన పాత కాలువ ద్వారా మురికినీరు వెళ్ళేలా కాలువను త్రవ్వి మురుగునీరు వెళ్ళేలా చేసి చుట్టుప్రక్కల ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, కలరా లాంటి ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడకుండా కనీస చర్యలు చేపట్టగలరని ఐదో వార్డ్ నివాస ప్రజలు గోర్ల గోవిందమ్మ. ద్యారపోగు వెంకటమ్మ. ఈరపోగు ఆంజనేయులు. గంధం చంద్రయ్య. గంధం వెంకటయ్య. గంధం రాములు. మరియు వార్డు ప్రజలు సంతకాల ద్వారా 40 మంది కలెక్టర్ ను కోరారు.

# కాంగ్రెస్ లోనే గౌడన్నలకు సమున్నత గౌరవం..

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డిలకు ధన్యవాదాలు చెప్పిన వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్.బండారు శ్రీనివాస్ గౌడు

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌడన్నలకు సమున్నత గౌరవం దక్కుతుందని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం హైదరాబాద్ లష్కర్ గూడ లో గౌడ సంఘానికి కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి గౌడ కులస్తులను గౌరవిస్తూ పలు మంత్రి , ఇతర క్యాబినెట్ పదవులే కాకుండా కార్పొరేషన్ పదవులు కూడా ఇస్తున్నామని చెప్పడం గర్వంగా ఉంటుందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రం లోని గౌడ కులస్తులకు గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. అంతేకాకుండా రియల్ ఎస్టేట్ వల్ల ఈత చెట్లు, తాటి చెట్లు ద్వంసం కావడంతో గౌడ కులస్తులకు చేతి వృత్తి పని



నిలిచిపోయిందని, దానికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములలో, గుట్టలలో ఈత చెట్లు పెంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించడం హర్షిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి జిల్లా గౌడ సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి సిఫారసుతో నాకు సీఎం వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. అంతేగాక గౌడ సంఘానికి ఇంత సహాయం చేస్తున్నందుకు వారి సేవలకు మేమంతా వారికి రుణపడి ఉంటామని ఆయన తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ గౌడు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి ను మర్యాద పూర్వకంగా కలిసిన కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి

అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి ను హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఆఫీసు లో కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి సోమవారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు.తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ షేర్ నర్సారెడ్డి ,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శశిందర్ రెడ్డి ,మెట్ పల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మెట్ పల్లి మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.






# రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డిని సన్మానించి కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అన్వేష్ రెడ్డిని మోర్తాడ్ మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి , శుభాకాంక్షలు తెలిపారు. మోర్తాడ్ మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల అశోక్, ఎస్టి, సెల్ మండల కాంగ్రెస్అధ్యక్షులు సుధీర్ నాయక్, అలలా రాజకుమార్, కడపటి రాజేశ్వర్, బద్దం వాడ కొమ్మిరే శ్రీధర్, పలువురు కాంగ్రెస్ నాయకులు అన్వేష్ రెడ్డికి పూల మాలలు,వేసి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. పదవి బాధ్యతలు చేపట్టిన అన్వేష్ రెడ్డి మరింత ఉన్నత పదవులు చేపట్టాలని, ప్రజలకు, రైతులకు, మరింత సేవ చేయాలని మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు కోరారు. పదవి బాధ్యతలు చేపట్టిన అన్వేష్ రెడ్డికి శుభాకాంక్షలు అభినందనలు మోర్తాడ్ మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రావుల గిరిధర్.




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా రావుల గిరిధర్ సోమవారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ నుంచి బాధ్యతలు స్వీకరించారు.కరీంనగర్ జిల్లా కు చెందిన గిరిధర్, 2017 ఐపీఎస్ బ్యాచ్ గతంలో ఎస్పీ , డీఎస్పీ గురజాల, డీఎస్పీ భైంసా, ఏసిపి సుల్తాన్ బజార్, ఏసిపి గజ్వేల్, ఓఎస్డి, మహబూబాబాద్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ, డిసిపి, ఎస్బిపి రాచకొండ, ఈస్ట్ జోన్ డీసీపీ గా బాధ్యతలు నిర్వర్థించారు. ఈ నెల 10వ తేదీన వెలువడిన రాష్ట్ర ప్రభుత్వ ఐపీఎస్ బదిలీ ఉత్తర్వుల మేరకు గిరిధర్ వనపర్తి ఎస్పీగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా స్పీగారు మాట్లాడుతూ%ౌ% జిల్లా ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ, చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, వారి భద్రత, రక్షణే ప్రధాన ధ్యేయంగా పని చేస్తూ, భరోసా కలిగే విధంగా పోలీసింగ్ ఉంటుందని ఎస్పీ అన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా, చట్ట వ్యతిరేక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు.

# సామాజిక అంశాలపై పోలీస్ కళా బృందం విద్యార్థులకు అవగాహన

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలం ఈస్గామ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విలేజ్ నెంబర్ 12లో సోమవారం పోలీసులు కళా బృందం వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు నూతన చట్టాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్, గంజాయి నివారణపై అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హిరామన్, పోలీసు సిబ్బంది, కళా బృందం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టేక్మాల్ కస్తూర్బా పాఠశాల రికార్డులలో అసలేం జరుగుతుంది



అక్షరవిజేత, టేక్మాల్ : మండల కేంద్రమైన టేక్మాల్ కస్తూర్బా పాఠశాలలో ఎస్ఓ బాలమణి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు .మెడికల్ లీవ్ లో ఉన్నానంటూనే, పాఠశాలకు సంబంచిన రికార్డులను తన సోదరుడి సహాయంతో ఇంటికి తెప్పించుకొని రికార్డులను తారుమారు చేసి,తిరిగి పాఠశాలకు తన సోదరుడితో పాఠశాలకు పంపించారు.నేడు పాఠశాలలో రికార్డులు తిరిగి ఇస్తున్న క్రమంలో విలేకరుల కెమెరాకు చిక్కారు. అతడిని విలేకరులు వివరణ కోరగా ఆమె మా అక్క అని,రికార్డులకు సంబంధించన విషయంలో పొంతన లేని సమాధానం చెప్పుతూ, విలేకరులను బెదిరిస్తూ మీరెవరు అడగడానికి అంటూ అక్కడినుండి తప్పించుకున్నాడు.అతను ఎవరని పరిశీలించగా పెద్ద శంకరంపేట్ మండలం బుజరంపల్లి గ్రామంలో హరిజన వాడ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించే విజయ్ గా గుర్తించారు..అక్క కోసం తమ్ముడు ఇలాంటి పనులు చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు.దీని వెనక ఉన్న అధికారులపై ఉన్నతాధికారులు ఎస్ఓ పై, ఆమె సోదరుడు విజయ్ పై సమగ్ర విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి తండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# యువత అన్ని రంగాలలో నైపుణ్యం సాధించాలి



అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువతకు ప్రభుత్వాలు ఉన్నత స్థాయి విద్య అభ్యసించి, అన్ని రంగాలలో నైపుణ్యం సాధించేలా ఎన్నో పథకాలను అమలుచేసి అందిస్తుందని, యువత వాటిని సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో నైపుణ్యం సాధించాలని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కోరారు. సోమవారం ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం పురస్కరించుకొని ఆయన యువతను ఉద్దేశించి సందేశం అందించారు. విద్యార్థిని విద్యార్థులు, యువతి, యువకులు ప్రభుత్వం అమలు చేస్తున్న ఎల్కేజీ నుండి ఉన్నత స్థాయి వరకు విద్య అభ్యసించి, ఉన్నత స్థాయిలో తల్లిదండ్రుల ఆశయాల మేరకు, దేశ, రాష్ట్రాల భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, అన్ని రంగాలలో నైపుణ్యం చెంది రానిస్తే రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. యువత పెడదారిన పట్టకుండా, మద్యం, గంజాయి, పలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, అవసరమైతే వాటిని అధికారులకు సహకరించి పార దోరాలని ఆయన సూచించారు. యువత అన్ని రంగాలలో నైపుణ్యంలో రాణించాలని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ నాయకులు, ప్రజా సేవకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కోరారు.


## ఎస్.డి.ఎం లా కళాశాలల్లో కొత్త క్రిమినల్ అవగాహన సదస్సు.

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వర్లు



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి జిల్లా ఎస్.డి.ఎం లా కళాశాలల్లో కొత్త క్రిమినల్ చట్టాల గురించి సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఎన్ వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ (లీగల్ బ్యూరో) యు జి సి, మరియు డాక్టర్ ఎన్. రాంప్రసాద్, చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆఫ్ లా, పాలమూరు విశ్వవిద్యాలయం వారు పాల్గొని కొత్త క్రిమినల్ చట్టాల గురించి వారి అమూల్యమైన సందేశం తొ లా విద్యార్థులకు అవగాహన కల్పించారు, కళాశాలలో ఉండే విద్యార్థులను కళాశాలలో సౌకర్యాలను అన్నిటిని పరిశీలించి, చాలా అద్భుతంగా ఉన్నాయి వీటన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలి అన్ని వారు విద్యార్థులతో మాట్లాడారు, రాబోయే రోజుల్లో కాలేజీ యొక్క పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా మీరు కష్టపడాలి వచ్చే విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాలి అని సూచించారు
ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి నటువంటి కె భాస్కర్,సెక్రటరీ ఆఫ్ ఎస్.డి.ఎం లా కళాశాల వనపర్తికి విద్యార్థులు అభినందనలు తెలిపారు

# గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలకు మెమో జారీ చేసిన బాల్కొండ మండల విద్యాధికారి



Sub: Show Cause Notice to St.E.A,S High School ,E/M Kisannagar – Reg.
Ref: 1. Complaint loaded by Student Union Organizations Dt : 15-07-2924.

I would like to bring for your kind notice that, after careful examination this private educational Institution exploiting the parents, running the Institution Nursery sections without permission from the competent Authorities.

I would like to warn the Correspondent to get the Recognition for the above Nursery sections with in a stipulated period { in a week} from this date .Otherwise viewed seriously and action will be initiated against the Institution

This is for your kind information

YOURS FAITHFULLY
MANDAL EDUCATIONAL OFFICER
BALKONDA.

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో గల ఎస్టి ఈఎఎస్ హైస్కూల్ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు,నర్సరీకి లేకపోవడం వల్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేమో జారీ చేయడం జరిగిందని బాల్కొండ విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండా, ప్రైవేటు పాఠశాలలను కొనసాగిస్తే, ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు నోటుబుక్కులు, బెల్టులు, టైలు విక్రయిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతామని ఎంఈవో హెచ్చరించారు.

# ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ ను సన్మానించిన మైనారిటీ సీనియర్ నాయకులు



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీ చైర్మన్ గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటిసారి స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా కాసుల బాల్రాజ్ ను బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన మైనార్టీ సీనియర్ నాయకులు పాషా సెట్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆగ్రో ఇండస్ట్రీస్ అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాఫర్, షేక్ అమన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర విజేత వార్తకు స్పందించిన ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్, కమిషనర్...



అక్షర విజేత, మోర్తాడ్ : ఆర్మూర్ పట్టణంలో గల ఒకటో వార్డు లో గల జిరాయిత్ నగర్ లో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్షర విజేతలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. జిరాయత్ నగర్ కాలనీవాసులు, దళిత సంఘం మహిళలు, జిల్లా మాజీ, ఇందారపు రాజు సైతం ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ లావణ్య శ్రీనివాస్ కు, మున్సిపల్ కమిషనర్ కు తాగునీటి ఎద్దడి పై వినతి పత్రం అందజేశారు. దీంతో ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ లావణ్య శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ త్వరిత గతిన స్పందించి ఒకటో వార్డు లోని జిరాక్స్ నగర్ కాలనీలో దళిత సంఘం వాడలో నూతన బోరు మంజూరు చేయడమే కాకుండా, బోరు వేయడంతో నీరు పుష్కలంగా పడింది. దీంతో ప్రజాప్రతినిధులు అయినా మున్సిపల్ చైర్మన్, కమిషనర్ స్పందించి బోర్ వేయించి తాగునీటి ఎద్దడి నివారించి సమస్యలు పరిష్కరించినందుకు, కాలనీ వాసుల తరపున, మాదిగ సంఘం మహిళల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
మంగళవారం జూలై 16,2024
హైదరాబాద్

## సామాజిక అంశాలపై పోలీస్ కళా బృందం విద్యార్థులకు అవగాహన



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి కాగజ్ నగర్ మండలం ఈస్గాం పోలీస్ స్టేషన్‌పరిధిలోని విలేజ్ నెంబర్ 12లో సోమవారం పోలీసులు కళా బృందం వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా బృందం సభ్యులు నూతన చట్టాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్, గంజాయి నివారణపై అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హిరామన్, పోలీసు సిబ్బంది, కళా బృందం సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



అక్షరవిజేత మహబూబాబాద్
సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై వినతులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో రెవెన్యూ డేవిడ్ లు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు దరఖాస్తుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు పరిష్కారానికి తగు ఆదేశాలు జారీ చేశారు.దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.సోమవారం రెవెన్యూ శాఖ58డిఆర్డిఏ13విద్యుత్ శాఖ 1మున్సిపల్ శాఖ10పోలీస్ శాఖ 02ఇలా వివిధ విభాగాలకు చెందిన మొత్తం125దరఖాస్తులు వచ్చాయని,ఈ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నర్మద,సీపీఓ సుబ్బారావు,డిఈఓ రామారావు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి వాటిని సంరక్షించాలి...

## ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి..



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మరియు ప్రభుత్వ ఉన్నత కళాశాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం 75 వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల మరియు కళాశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటడంతోపాటు వాటిని సంరక్షించుకునే బాధ్యత కూడా అందరిపై ఉందని పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడే విధంగా పిల్లలను ప్రోత్సహించేల శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట మండలం తాసిల్దార్ గ్రేసీ బాయ్. ఎం.పీ.డీ.వో . రఫిక్ ఉన్నిసా .పేట ఎస్సై శంకర్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధుసూదన్. నాయకులు ఆర్. ఎన్. సంతోష్ కుమార్ .నారా గౌడ్. దాచా సంగమేశ్వర్. అలుగుల సత్యనారాయణ. సుభాష్ గౌడ్ .సాయి రెడ్డి. పెరుమండ్ల గౌడ్. అంజిరెడ్డి. సంగయ్య. ప్రధానోపాధ్యాయులు విట్టల్. కళాశాల ప్రిన్సిపల్ అవినాష్ రెడ్డి. ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన..సుధాకర్ రెడ్డి



అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండల పరిధిలోని ఇనగాలి గ్రామంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహా నిధి చెక్కులను ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కృషితో మంజూరైన చెక్కులను సోమవారం మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందరికీ అందుబాటులో ఉంటూ ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఆయన తెలిపారు. లబ్ధిదారులైన భీమవరం వాసి కోట లక్ష్మయ్య రూ.26 వేలు, ఇనగాలి దూదేకుల పుల్ల సాహెబ్ రూ.30 వేలు,తెక్కలపాడు శీలం నర్సిరెడ్డి రూ.60 వేలు, మామునూరు లక్కిరెడ్డి చిన్ననాగిరెడ్డి రూ.25 వేలు, మలుగుమాడు వంగూరి ప్రభాకర్ రావు రూ.60 వేలు అందజేశామని మొత్తం ఐదుగురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,శీలం శ్రీనివాస్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు,యారమల వెంకటరెడ్డి తదితరు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటాలి తహశీల్దార్ ఎండి ఖయ్యూం



అక్షర విజేత, రాయికల్:
ప్రకృతి పర్యావరణానికి చెట్లే మూలాధారమని తెలంగాణ వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలని అల్లీపూర్ ప్రత్యేకాధికారి, రాయికల్ మండల తహశీల్దార్ ఎండి ఖయ్యూం అన్నారు. సోమవారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఆవరణంలో ఎం.పీ.డీ.వో బింగి చిరంజీవితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ఖయ్యూం మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు,గురువులను పూజించినట్లే మొక్కలను కూడా పూజించాలని, పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడాలన్నారు.ఆస్తులు అంతస్తులు విజ్ఞానం కన్నా ప్రకృతి గొప్పదని, వాతావరణంలో వస్తున్న మార్పులను పరిగణలోకి తీసుకొని ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి,మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎంఏ మోఖీద్, ఉపాధి హామీ ఎపివో దివ్య,టెక్నికల్ అసిస్టెంట్ సిహెచ్.విజయ్, ఐకెపి సీసీలు,పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు ,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రానీయం

**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ% రెడ్డి**
**నగరంలో కేంద్రీయ విద్యాలయం, అంబేద్కర్ కళాశాల,గిరిజన హాస్టల్ తనిఖీ**
**సమస్యలు పరిష్కరిస్తామని హామీ**



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ బిడ్డలు ఉన్నత స్థితికి చేరుకోవాలని.. చదివిస్తుంటారని అలాంటి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఖమ్మంలోని కేంద్రీయ విద్యాలయం, ఎన్ఎస్పీ నగర్లోని అంబేద్కర్ కళాశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి విద్యార్థులతో ఆత్మీయంగా పలకరించారు. కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అక్కడి ప్రాంగణంలో మొక్క నాటారు. బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి సమావేశమై పలు అంశాలు చర్చించారు. నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు అని.. బోధనలో రాజీ పడకుండా తీర్చిదిద్దాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా..ఇబ్బంది రానీయకుండా.. పరిష్కరిస్తామని అభయమిచ్చారు. చక్కగా చదువుకోవాలని.. రేపటి ఉద్యోగులుగా నిలవాలని ఆకాంక్షించారు. నీటి, భవన సదుపాయ లోటుపాట్లు లేకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుమ్మల యుగెందర్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు, కూర్మా రావు, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏనుగు మహేష్, కాకి శ్రీను, నగేష్, ఆయా సంస్థల బోధనా, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి కార్యకర్తలకు అండగా అర్వింద్ ధర్మపురి

**బూత్ స్థాయి కార్యకర్తల కుటుంబాలకు 8.80 లక్షల చెక్కుల పంపిణీ**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కుటుంబాలకు మరోసారి అండగా నిలిచారు నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అర్వింద్ ధర్మపురి. సోమవారం నిజామాబాద్ లోని ఎంపీ కార్యాలయంలో అర్వింద్ ధర్మపురి కార్పస్ ఫండ్ - బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన 21 బూత్ స్థాయి కార్యకర్తల కుటుంబాలకు 8.80 లక్షల చెక్కులను అందజేశారు. 2021 సెప్టెంబర్ 17 వ తేదీన నిర్మల్ సభలో కేంద్ర మంత్రివర్యులు అమిత్ షా చేతుల మీదుగా అర్వింద్ ధర్మపురి కార్పస్ ఫండ్ - బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధిని ప్రారంభించిన సంగతి తెలిసిందే. దీని ద్వారా ఎంపీ అర్వింద్ ఇప్పటి వరకు 186 మంది బూత్ స్థాయి కార్యకర్తల కుటుంబాలకు సహాయం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానన్నారు. కార్యకర్తలను ఆపదలో ఆదుకోవడం అదృష్టంగా భావిస్తానన్నారు. ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు, నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పలు బాధిత కుటుంబాల కుటుంబ సభ్యులు ఎంపీకి ధన్యవాదాలు తెలిపారు.

### మహిళలు స్వయంశక్తితో ఎదగాలి: ఆర్ఎస్ ప్రవిణ్



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు కృషిచేయాలని భారాస నాయకులు డా ఆర్ఎస్ప్రవీణ్ కుమార్ అన్నారు. సిర్పూర్ లో సోమవారం మహిళలకు స్వయం ఉపాధి కల్పన కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఉచిత కుట్టుమిషన్, ఎంబ్రాయిడరే శిక్షణతోపాటు కంప్యూటర్ శిక్షణపై అవగాహన పెంచుకేవాలని అన్నారు. స్వయం కృషితో తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికంగా ఎదిగి, ఇతరులకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలన్నారు.

## కోనాయపల్లి లో తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు..



అక్షర విజేత వేములవాడ
వేములవాడ మున్సిపల్ పరిధి కోనయపల్లెలో ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడీ బావుపేట రామస్వామి అనే గీత కార్మికునికి తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన స్థానికులు, కుటుంబ సభ్యులు 108 కు సమాచారం అందించి ఆసుపత్రికి హుటాహుటిన స్థానికులు, కుటుంబ సభ్యులు 108 కు సమాచారం అందించి ఆసుపత్రికి తరలించారు..

## టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారిని కలిసిన తెల్లాపుర్ మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు





అక్షర విజేత పటాన్చెరు
టిజిఐఐసి చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన నిర్మల జగ్గారెడ్డి గారిని తెల్లాపుర్ మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కార్యాలయంలో కలిసి ఘనగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలమ్మ గారు మాట్లాడుతూ మనపై మరింత బాధ్యత పెరిగిందని కావున ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్న నా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలోడి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి జిల్లా లి పర్స శ్యామ్ రావు గారు కౌన్సిలర్ పావని రావెందర్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి గారు తెల్లాపుర్ మునిసిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ గారు నవారి శ్రీనివాస్ రెడ్డి గారు, జీవన్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## అంగన్వాడి టీచర్లు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి



అక్షరవిజేత పిట్లం.
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం అంగన్వాడి టీచర్లు ఆయమ్మలు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడించిన అంగన్వాడి టీచర్ సందర్భంగా వార తమ డిమాండ్లను పక్షిని పరిష్కరించాలని ఎమ్మెల్యే తోట లక్ష్యం కాంతారావుకు వినతి పత్రం సమర్పించి తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగేలా చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హాయ్ అమ్మలు తదితరులు పాల్గొన్నారు.



# బదిలీ అవుతున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

## బిఆర్ఎస్పార్టీ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ యాపచెట్టు యాదగిరి






అక్షరవిజేత, రాజేంద్రనగర్ :
శంషాబాద్ మండల కేంద్రంపెద్దగోల్కొండ గ్రామ పరిధిలోని యూపిఎస్ ప్రభుత్వం పాఠశాలలోని బదిలీపై వెళ్తున్నా ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన వీడుకోలు అభినందన సమావేశానికి హాజరైన బిఆర్ఎస్ నాయకులు బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మా గ్రామ పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తును విద్యార్థి స్థాయి నుండే వారి యొక్క భవిష్యత్తును బంగారు బాటలు వేసే విధంగా వారికి విద్యా బోధనలు అందించిన, ఉపాధ్యాయులకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.యాపచెట్టు యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతమైన స్థానాన్ని తీర్చిదిద్దడానికి ఎంతోగానో దోహదం చేయడానికి ఉపాధ్యాయుల పైన ఉన్నది కావున ప్రపంచంలోనే అత్యంత కీలకమైన పాత్ర ఉపాధ్యాయులది వృత్తి మా గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు కొన్ని సంవత్సరాలుగా సేవలందించిన ప్రతి ఒక్క ఉపాధ్యాయులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నతమైన స్థానాలకు బదిలీ అవుతున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే మా పాఠశాలకు నూతనంగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు గౌరవంగా స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరెడ్ల నర్సి రెడ్డి బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులు బండారి అనిల్, దేశపాగ శ్రీశైలం, జ్యోతి, వాణిలను పాఠశాల ఉపాధ్యాయుల బృందం స్థానిక నాయకులు ఆనెగౌని శ్రీధర్ గౌడ్,చంద్రన్ గుట్ట శ్రీనివాస్, దుర్గం రాఘవేందర్ యాదవ్, దేవేందర్,రమేష్, రాజేందర్, బాల ప్రసాద్ లు ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు.

# జీఓ నంబర్ 10ని రద్దు చెయ్యాలి

## సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలి సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని టీచర్ కు రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయల రిటర్మెంట్ బెనిఫిట్ ఐదువేల రూపాయల పెన్షన్ వెంటనే చెల్లించాలని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ఎంఎల్ఏ కార్యాలయం ముందు ధర్నాలు చేయాలని పిలుపునిచ్చింది. అందులో భాగంగా నర్సాపూర్ ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ఎవరు లేకపోవడంతో గేటుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ యూనియన్ గత 45 సంవత్సరాలుగా అంగన్వాడీ సమస్యల మీద పనిచేస్తుందని అన్నారు. అంగన్వాడి ద్వారా గర్భిణీ, బాలింతలకు, చిన్న పిల్లలకు, ప్రజలకు సేవలు అందించిన టీచర్లు, హెల్పర్స్ కు ప్రభుత్వం రిటైర్ మెంటు బెనిఫిట్ కల్పించడం లో అన్యాయం చేస్తుందన్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ టీచర్లకు 2 లక్ష లు, హెల్పర్లకు 1 లక్ష రిటైర్ మెంటు బెనిఫిట్ , పెన్షన్ ఇవ్వాలని వారు కోరారు. గత ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తే చర్చలలో ఇస్తానని చెప్పిన వేతనాలు నేటివరకు ఇవ్వలేదన్నారు. రిటైర్మెంట్ ఐనా వారికి పెన్షన్ సగం వేతనం ఇవ్వాలని కోరారు. అందరికీ వర్తిస్తునట్లె అంగన్వాడీలకు కళ్యాణ లక్ష్మి, అసర పిన్షన్స్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వ్యవస్థకే ప్రమాదంగా మారిన జీఓ నంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనిసవేతనలు అమలుచేయాలని, ప్రతి నెల నెలా వేతనాలు 5 వ తేదీ లోపు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, అన్నపూర్ణ, మంజుల, సురేష్, రేణుకా, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోల్పోయాక ప్రజా సమస్యలు గుర్తుకొచ్చాయా?



అక్షర విజేత, రాయికల్,
బి.ఆర్.ఎస్. గత పాలనలో రాయికల్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఏడేండ్లు గడిచిన పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయాక ప్రజల సమస్యలు గుర్తుకు వస్తున్నాయా? కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. ఆదివారం బి.ఆర్.ఎస్ నాయకులు ఎమ్మెల్సీ పై చేసిన నిందారోపణలను ఖండిస్తూ, సోమవారం రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లోకాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోని రాయికల్ పట్టణంలో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి లబ్ధిదారులకు అందించామని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 22ఫిబ్రవరి 2016 సంవత్సరంలో రాయికల్ పట్టణంలో 60 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి 16 జూన్ 2017లో డబుల్ బెడ్ రూం ఇంటి నిర్మాణం కోసం అప్పటి నిజామబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత,ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తో కలిసి డబుల్ బెడ్ రూం ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.2023 సంవత్సరం వరకు ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఏడేండ్ల పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించక అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వంఅధికారంలో ఉండగా ప్రశ్నించని ఆ పార్టీ కౌన్సిలర్లు కనుమరుగయ్యాక ఉనికి కాపాడుకోవడం కోసం ప్రజల పట్ల కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాయికల్ పట్టణ ప్రజలకు శుద్ధ జలం అందించేందుకు10 కోట్లరూ . ల నిర్మాణంతో చేపట్టిన ఫిల్టర్ బెడ్ ను నిర్వీర్యం చేసి ప్రజలకు శుద్ధ జలం రాకుండా చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొరవతో నిరుపయోగం ఉన్న ఫిల్టర్ బెడ్ ను పునః ప్రారంభించేందుకు 4 కోట్ల రూ . ల నిధులను కేటాయించారని గుర్తు చేశారు. రాయికల్ పట్టణంలోని వైకుంఠధామంలో విద్యుత్ లైట్లు లేక కారు చీకట్ల నడుమ అంత్యక్రియలు చేసిన సౌకర్యాలు కల్పించకపోతే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరు చేసి హైమాస్ లైట్లు ను ఏర్పాటు చేశామన్నారు.నియోజకవర్గ పునర్విభజన అంశంకు సమయం ఉందనీ నియోజకవర్గం మారిన,మారకున్నా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎప్పుడు రాయికల్ ప్రజల అభివృద్ధిని ఆకాంక్షిస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శికొయ్యడిమహిపాల్ ,నాయకులుఎద్దండిదివాకర్ ,బాపురపునర్సయ్య,భూమయ్య,మొబిన్ ,రాజేష్ సంతోష్ , శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆంగ్ల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ముందుకు రావడం అభినందనీయం

## -సెక్టోరియల్ ఆఫీసర్ బేతి భాస్కర్



అక్షర విజేత కొండపాక

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశ్ పాండే స్వచ్ఛంద సంస్థ వారి స్కిల్ ఇన్ విలేజ్ (%ూ×ు%) ప్రోగ్రామ్ ను సెక్టోరియల్ ఆఫీసర్ బేతి భాస్కర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ మరియు ప్రోగ్రాం ఇంపాక్ట్ డివిజనల్ హెడ్ ఏ మధు తో కలిసి ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెక్టోరల్ ఆఫీసర్ బెతి భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల జ్ఞానముతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించడం అత్యంత అవసరం అని తెలియజేశారు. ఆంగ్లంలో మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ మన దుద్దెడ విద్యార్థులకు అందించడానికి ముందుకు వచ్చిన దేశ్పాండే స్వచ్ఛంద సంస్థను ఈ సందర్భంగా అభినందించారు. తల్లిదండ్రులందరూ ఈ ప్రోగ్రాంకు సహకరించాలని కోరారు. పాఠశాల సమయానికి ముందుగా మరియు పాఠశాల సమయానికి తర్వాత ఈ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి ప్రోగ్రామ్ను విజయవంతం చేయడానికి సహకరిస్తామని తెలియజేశారు. ఇంపాక్ట్ డివిజనల్ హెడ్ ఏ మధు మాట్లాడుతూ ఇప్పటికే ఈ జిల్లాలో సుమారు 40 పాఠశాలలో ప్రోగ్రాం జరుగుతుందని భవిష్యత్తులో మరిన్ని పాఠశాలలకు విస్తరించే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెడ్ జి. సంతోష్ , దుద్దెడ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దివ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలేవి



అక్షర విజేత, రాయికల్:

రాయికల్ పట్టణ కేంద్రంలో శ్రీ పోచమ్మ ఆలయం ముందర సరియైన అనుమతులు లేకుండా భవన నిర్మాణం పై హిందూ ధార్మిక సంఘాలు గత మూడు నెలల క్రితం ఫిర్యాదు చేసిన ఆ అక్రమ నిర్మాణం పై రాయికల్ పురపాలక సంఘం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై మరోసారి సోమవారం పట్టణంలోని హిందూ ధార్మిక సంఘాల సభ్యులు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని పోచమ్మ గుడి ముందు గతంలో అక్రమ నిర్మాణం చేపట్టిన వ్యక్తిపై తగు చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని మునిసిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గత కొన్ని సంవత్సరాల నుండి సంబంధిత నిర్మాణం ముందు హిందువుల ఆరాధ్య దైవం శివునికి అర్జించే బిల్వపత్ర వృక్షాన్ని కొంత మేరకు సంబంధిత వ్యక్తి నరికి వేయడం పై తమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అక్రమ నిర్మాణాన్ని చట్ట ప్రకారం తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక సంఘాల సభ్యులు మరియు కుల సంఘాల సభ్యులు కాయితి గంగాధర్, గంగాధర్ ,పందిరి లక్ష్మీ నరసయ్య, గంగాధర్, సామల సతీష్, జోగ రవీందర్, వినయ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# జెండాలు ఎజెండాలు పక్కన పెట్టినప్పుడే రాజ్యాధికారాన్ని సాధిస్తాం

# ఎమ్మెల్యేలు పార్థసారథి, జయరాములు

**రాజ్యాధికారం కోసం వాల్మీకులంతా ఏకతాటిపై నిలవాలి**

**కర్నూలు వైసీపీ ఎమ్మెల్సీ మధుసూదన్**

**రాష్ట్ర నాయకులు నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాల్మీకి ఆత్మీయసభ విజయవంతం**









అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

రాజకీయాలు పార్టీలు వేరైనా ఎన్నికలు ఏవైనా మనమంత ఒక తాటిపై ఉండి మనవాడినే గెలిపించుకోవాలని గుంతకల్ ఎమ్మెల్యే జయరాములు, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిలు,వైసిపి కర్నూలు ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు అన్నారు.

ఏపీ రాష్ట్ర టీడీపీ మహిళా కార్యనిర్వాహకురాలు గుడిసె కిష్టమ్మలతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తాలో వాల్మీకి రాష్ట్ర నాయకులు నీలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాల్మీకి ఆత్మీయ సన్మాన సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల నుండి వచ్చిన ఎమ్మెల్యేలను గజమాలతో స్వాగతించి సన్మానించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయరాములు మాట్లాడుతూ ఏపీ రాష్ట్రంలో రెండుసార్లు వైకాపా నుండి మూడవసారి టిడిపి ఎమ్మెల్యేగా వాల్మీకులంతా ఏకతాటిపై కొచ్చి నన్ను గెలిపించారని జయరాములు అన్నారు. వాల్మీకి సమాజం తమ హక్కుల కోసం పోరాడుతుందని అన్నారు. ఏపీలోని రాజకీయ పార్టీలు వాల్మీకులను నమ్ముకొని టికెట్లు ఇచ్చి గౌరవిస్తున్నాయని అదే నమ్మకంతో వాల్మీకులంతా ఏకమై మనోడినే గెలిపించుకోవాలన్నారు.కానీ తెలంగాణలో ఉన్న రాజకీయ పార్టీలని వాల్మీకుల ఓట్లతో గద్దనెక్కుతూ వాల్మీకులను విస్మరిస్తున్నాయని విమర్శించారు.పాలమూరు ఉమ్మడి జిల్లాలో సుమారు 6 లక్షల ఓట్లు ఉన్న వాల్మీకులకు టికెట్లు ఇవ్వడం లేదని రాజకీయంగా ఆర్థికంగా అనగదొక్కుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో గద్వాల చక్రం తిప్పే నాయకుడిగా నీలి శ్రీనివాసులు చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. అనంతరం ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వాల్మీకులు అనగపడుతున్నారని వాల్మీకుల హక్కుల కోసం తాను ఎన్నికల ప్రచారంలో మోడీ సభలో ఆయన దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.

ఉత్తర భారత దేశంలో వాల్మీకి సమాజానికి చెందిన వారంతా ఎస్టీలుగా ఉన్నారని కానీ ఏపీ,తెలంగాణలో వాల్మీకులు ఎందుకు బీసీలుగా అనగపడుతున్నారని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు చెప్పారు.కచ్చితంగా వాల్మీకులకు న్యాయం చేస్తానని స్వయంగా ప్రధానమంత్రి మోడీగారి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వాల్మీకి నాయకులు అన్ని పార్టీలలో ఉండాలని అన్ని ఎన్నికలలో పోటీ చేయాలని టికెట్టు రాకపోయినా స్వతంత్ర అభ్యర్థులుగా నిలబడి ప్రజలను చైతన్యపరిచి విజయం సాధించాలని అన్నారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన వాడు ఎవరి నిలబడిన బోయలంతా ఐక్యతతో ఉండి ఓటు వేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు మన సామాజిక వర్గానికి టికెట్లు ఇవ్వకపోతే ధైర్యంగా ముందుకు వచ్చి మా వాడికి టికెట్ ఇస్తేనే మీ పార్టీకి ఓటేస్తామని ధైర్యంగా చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గంలో అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో వాల్మీకులు పోటీ చేయాలని వారి విజయం కోసం అవసరమైతే నేను కూడా వచ్చి ప్రచారం చేస్తానని అన్నారు. తాను వైసీపీ పార్టీలో ఎమ్మెల్సీ అయిన వాల్మీకులనంతా ఏకతాటిపైకి తీసుకువచ్చే దాన్లో భాగంగా ఈ సభలో పాల్గొంటున్నానని ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ నాయుడు అన్నారు. మేమంతా రాజకీయాలు వేరైనా పార్టీలు వేరైనా వాల్మీకుల కోసం కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నామని ఇదే స్ఫూర్తితో తెలంగాణలో వాల్మీకులు ఐక్యతతో ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఐక్య వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు క్యాతూరు మద్దిలేటి, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ వీరాంజనేయులు, రామానాయుడు బైరాపురం రమణ, మేడికొండ మాజీ సర్పంచ్ వెంకటేష్, ధనుంజయ, పైపాడు మోహన్, జగన్మోహన్ నాయుడు, సంజీవ నాయుడు, కృష్ణయ్య, శేషు, సంజీవ్, పరమేష్, మరియు అలంపూర్ నియోజకవర్గ ఐజ, రాజోలి,వడ్డేపల్లి,ఇటిక్యాల,మనోపాడు,ఉండవెల్లి, అలంపూర్ మండలాలలోని ఆయా గ్రామాల నుండి సుమారు 8వేల మంది వాల్మీకి సోదరులు ఆత్మీయ సభలో పాల్గొన్నారు.

# వ్యాపారాభివృద్ధిపై దృష్టి పెట్టండి......

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు.







అక్షర విజేత కోటనందూరు.

హేచరీ రంగం అభివృద్ధికి పూర్తి తోడ్పాటు అందిస్తానని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు,శాసన మండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు భరోసా ఇచ్చారు.ఇదేసమయంలో తెరచాటు రాజకీయాలు నడిపితే మాత్రం ఉపేక్షించేదీ రామకృష్ణుడు నిర్మోహమాటంగా హెచ్చరించారు.ఆలిండియాషిప్ హేచరీస్అసోసియేషన్ నూతన పాలక మండలి ఇటీవల ఎన్నికయింది.ఈనేపథ్యంలో అధ్యక్షుడు సత్తి సూర్యనారాయణ రెడ్డి,ప్రధాన కార్యదర్శి యాదాల సతీష్,గౌరవ అధ్యక్షుడు మారుతి వెంకటేశ్వర రావు నేతృత్వంలో హేచరీస్ ప్రతినిధులు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని తేటగుంట టిడిపి కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.యనమలను సాలువ మరియు గజమాల తోసత్కరించి,హేచరీ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.ఆలిండియాషిప్ హేచరీస్అసోసియేషన్ నూతన పాలక మండలి ఇటీవల ఎన్నికయింది.ఈనేపథ్యంలో అధ్యక్షుడు సత్తి సూర్యనారాయణ రెడ్డి,ప్రధాన కార్యదర్శి యాదాల సతీష్,గౌరవ అధ్యక్షుడు మారుతి వెంకటేశ్వర రావు నేతృత్వంలో హేచరీస్ ప్రతినిధులు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని తేటగుంట టిడిపి కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.యనమలను సాలువ మరియు గజమాల తోసత్కరించి,హేచరీ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.ఈసందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగించిన యనమల కోనకు కొంగు బంగారం హేచరీ రంగాన్ని,యజమానులు రాజకీయాలకు చోటివ్వకుండా స్నేహపూర్వక వాతావరణంలో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.తీర ప్రాంత అభివృద్ధికి ఆక్వా ఆయుపట్టని,మత్స్య సంపద ఆక్వా కల్చర్ రంగాల పురోభివృద్ధికి కృషి చేస్తానన్నారు.విద్యుత్ సబ్సిడీపై ప్రభుత్వం విధాన పరమైన నిర్ణయం తీసుకుంటుందన్నారు.ఎస్ ఈ జడ్లోచొచ్చుకొస్తున్న పరిశ్రమల వల్ల కాలుష్యం ఏర్పడితే ఉపేక్షించేదీలేదని స్పష్టం చేసిన యనమల పరిశ్రమలు కాలుష్య రహితంగా వినియోగంలో ఉండాలని ఇప్పటికేపరిశ్రమల యజమానులకు మార్గనిర్దేశం చేసినట్టు యనమల వివరించారు.

విజేత
మంగళవారం జూలై 16,2024

STAY CONNECTED
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## ముదిరాజ్ రిజర్వేషన్ లను బీసీడీ నుండి బీసీఏ లోకి మార్చాలి

### ముదిరాజ్ మహాసభ నాయకులు పల్లెబోయిన అశోక్, సొప్పరి సోమయ్య, పొన్న మొగిలి



అక్షర విజేత వర్ధన్నపేట

ముదిరాజ్ రిజర్వేషన్ లను బీసీడీ నుండి బీసీఏ లోకి మార్చి, ముదిరాజ్ ల హక్కులను తెలంగాణ ప్రభుత్వం అందించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ముదిరాజ్ లకు అభయహస్తంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అధికారుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలను సమర్పించే కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట పట్టణంలో ఫిరంగి గడ్డ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీని మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు సొప్పరి సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ముదిరాజ్ కుల సభ్యులు జై ముదిరాజ్, జై జై ముదిరాజ్, ముదిరాజుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలతో భారీ సంఖ్యలో తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని ఎమ్మార్వో విజయసాగర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, రాష్ట్ర ఎన్నారై ముదిరాజ్ కన్వీనర్ శానబోయిన రాజ్కుమార్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్న మొగిలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ముదిరాజులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిసిడి నుండి బీసీఏలోకి ముదిరాజులకు రిజర్వేషన్ కల్పించాలని, ప్రభుత్వం పంపిణీ చేసే చేప పిల్లల విధానాన్ని రద్దుచేసి బదులుగా నగదు బదిలీని అందించాలని, ముదిరాజుల సంక్షేమం కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం రూ.1000 కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందుకు స్పందించిన స్థానిక ఎమ్మార్వో విజయసాగర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సభ్యులు నారెల్లి సుధాకర్, కుమారస్వామి, భూమ రమేష్, కుమారస్వామి, ప్రభాకర్, బచ్చల స్వామి, పిట్టల భాస్కర్, పిట్టల రాజు, పిట్టల కుమారస్వామి, మట్టపల్లి సుభాష్, సంగినేని భీమరాజు సుంకరి భిక్షపతి, వివిధ గ్రామాల నుండి వచ్చిన ముదిరాజ్ కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై వాజేడు పోలీసులు దాడులు




అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలం లో ని వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతూరు గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మి పురం గగ్ర గూడెం గ్రామ శివారులో కోడిపందాలు స్థావరాలు పై పోలీసుల దాడులు నిర్వహించడం నమ్మదగిన సమాచారంతో పై అధికారుల ఆదేశాల మేరకు పెట్రోలింగ్ చేస్తుండగా గెగ్ర గూడెం ఊరు చెరువు దగ్గర కొంతమంది వ్యక్తులు కోడిపందాలు ఆడుతూ పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వారిని అదుపులోకి తీసుకొని వారి వివరాలు అడిగి వాళ్ల పేర్లు తెలుసుకొని మొత్తం 14 మందిని తీసుకున్నారు వారిదగ్గర ఉన్న కోడిపుంజులను కత్తులను స్వాధీనం చేసుకొని అతి వ్యక్తులు వద్ద నుండి ఐదు కోళ్లు నాలుగు కత్తులు 28,900 రూపాయలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది

# విద్యార్థులను బీఆర్ఎస్ రెచ్చ గొడుతోంది.

## తెలంగాణలో డిక్టేటర్స్ పాలన.విద్యార్థులు తప్పుదోవ పట్టొద్దు.

## బీఆర్ఎస్‌పై చిన్నారెడ్డి ఫైర్.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

పదేళ్లుగా తెలంగాణలో డిక్టేటర్స్ పాలన నడిచిందని.. కేసీఆర్ ఇనుపకంచలు వేసి ప్రగతి భవన్ రానీయకుండా చేశారని తెలంగాణ ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి అన్నారు. బుల్డోజర్లు పెట్టి రేవంత్ రెడ్డి ఇనుపకంచెలు తొలగించారని తెలిపారు. కృత్రిమ ఉద్యమాలను మాజీ సీఎం కేసీఆర్ సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. 30 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.

**విద్యార్థులు తప్పుదోవ పట్టొద్దు..**

స్కిల్ డెవలప్మెంట్ సెంట్రల్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రధాన ప్రాధాన్యతగా ప్రభుత్వం ముందుకెళ్తుందని వివరించారు. గత ప్రభుత్వం ఖజానా పూర్తిగా ఖాళీ చేసి వెళ్లిపోయిందని ధ్వజమెత్తారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం ఎంతో గొప్పగా కార్యక్రమాలు నిర్వహిస్తోందని.. దీన్ని ఆలోచించాలని అన్నారు. విద్యార్థులు తప్పుడు మాటలు వినద్దొని. తప్పుదోవ పట్టద్దొని చెప్పారు. ఈ ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థులకు అండగా ఉంటుందని మాటిచ్చారు.

**బీఆర్ఎస్ రెచ్చ గొడుతోంది..**

నిరుద్యోగ యువకులు కొందరి ప్రోద్బలం వల్ల ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు రెచ్చ గొట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దని హితవు పలికారు. విద్యార్థుల బలిదానం, త్యాగాలను గుర్తించి తెలంగాణను ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈరోజు(సోమవారం) తెలంగాణ సచివాలయం మీడియా పాయింట్‌లో చిన్నారెడ్డి పలు కీలక విషయాలు వెల్లడించారు. లక్ష 7వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆ రోజు మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయలేదు..వాటిని భర్తీ చేయక ఆయన దిగిపోయే నాటికి చనిపోయే వాటిని కలుపుకుంటే రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అన్నారు. నిరుద్యోగుల పైన ప్రేమ ఉంటే ఉద్యమంలో విద్యార్థుల ప్రాణత్యాగలతో తెచ్చుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి అయిన మూడు నెలల్లోనే కేసీఆర్ ఉద్యోగాలు నింపి ఉండేవారని.. కాని ఉద్యోగాలు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణలో యూనివర్సిటీల్లో టీచింగ్ స్టాప్ లేదని అన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్ట దెబ్బతినేలా కేసీఆర్ సర్కార్ చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వివరించారు. గ్రూప్ వన్ నోటిఫికేషన్ వచ్చిందని, పరీక్షలు రాశారని రిజల్ట్స్ కూడా వచ్చాయని తెలిపారు. మెయిన్స్ షెడ్యూల్ కూడా ఇచ్చామని తెలిపారు.శతాబ్ది ఉత్సవాలకు కేసీఆర్‌ను ఉస్మానియాలో యూనివర్సిటీ విద్యార్థులు మాట్లాడనివ్వలేదని గుర్తుచేశారు. ఎన్నికల కంటే ముందు రెండు లక్షల ఉద్యోగాలను ఒక సంవత్సరంలో భర్తీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు.

**ఉద్యోగాలపై సీఎం రేవంత్ దృష్టి.**

'పదేళ్లలో 20,000 టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఒక్కటి కూడా గత ప్రభుత్వం భర్తీ చేయలేదు. ఒక్క డీఎస్సీ కూడా వేయలేదు.. పక్కన ఏపీ రాష్ట్రంలో మూడు డీఎస్సీలు వేశారు. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ పాఠశాల్లో విద్యార్థులకు బీఆర్ఎస్ సర్కార్ అన్యాయం చేసింది. సర్కార్ రాగానే రేవంత్ రెడ్డి ఉద్యోగాలపై దృష్టి సారించారు. నిరుద్యోగుల కోసం 11 వేల పైచిలుకు పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చారు. హాల్ టికెట్లు కూడా విడుదల చేశారు. గత సర్కార్ పదేళ్లలో 5000 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి నిర్వహించలేకపోయింది. ఈ డీఎస్సీతో పాటు మరో డీఎస్సీని 9,000 తో విడుదలకు



నోటిఫికేషన్ ఇస్తాం. క్వాలిటీ టీచర్స్ ఎంపిక కోసం రెండు డీఎస్సీలను నిర్వహించాలనుకుంటున్నాం.అని చిన్నారెడ్డి పేర్కొన్నారు

**రాష్ట్రాన్ని దివాలా తీయించిన బీఆర్ఎస్ తెలంగాణ**

రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకొని రాష్ట్రాన్ని దివాలా తీయించిన బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ మళ్లీ పిల్లల జీవితాలతో ఆడుకునే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్ల చేతుల్లో పావులుగా మారొద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. మళ్లీ విద్యార్థులను నిరుద్యోగులను వాడుకొని వదిలేస్తారు. 30 లక్షల మంది చదువుకున్న నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్ పోర్టల్లో పేర్లు నమోదు చేసుకున్నారు. టాటా కంపెనీతో ఒప్పందం చేసుకొని 64 ఐటీఐ సెంటర్లలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాం. రూ. 2000 కోట్లు ఐటీఐలకు కేటాయించాం. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కలిపి 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం" అని చిన్నారెడ్డి తెలిపారు. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయొద్దు.ముఖ్యమంత్రి ఇంటికి పోయి ధర్నా చేయడం సరికాదని విజ్ఞప్తి చేస్తున్నాను. కోచింగ్ సెంటర్ల వాళ్లు కొంతమంది విద్యార్థులను ప్రేరేపించి ఆందోళన చేయిస్తున్నారు.

# అధికారులతో ఉన్న స్థాయి సమీక్ష సమావేశం.....

## ప్రభుత్వ ఆస్తులు ప్రజా అవసరాలకు ఉపయోగపడాలి....

### పొలిటి బ్యూరో సభ్యుడు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు.

అక్షర విజేత కోటనందూరు.

ప్రభుత్వ సంపద, సర్కార్ వారి భూముల కబ్జా, అన్యాక్రాంతం వంటివి ఏమైనాఉంటే వాటిని స్వాధీనం చేసుకోవడం,లేదంటే తద్వారా సర్కార్ కు ఆదాయం సమకూర్చే దిశగా అడుగులు వేయాలని టిడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు,శాసన మండలిలో ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు అధికార్లనుఆదేశించారు. సర్కార్ ఆస్తులు ప్రజా అవసరాలకు ఉపయోగపడాలి,లేదంటే ప్రభుత్వానికి ఆదాయ వనరులుగాఉండాలే తప్పా ఎవరి పేరు కాకూడదని యనమల అధికార్లకుసుస్పష్టం చేసారు.ఇవాళ తేటగుంటలోని ఎమ్మెల్యే కార్యాలయంలో యనమల రామకృష్ణుడు రెవిన్యూ, రిజిస్ట్రేషన్, మున్సిపల్ మరియు కుడా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ళు స్థలాలకు చేసిన భూసేకరణ,ఎంత మేరకు ప్రజా అవసరాలకు పంపిణీ జరిగిందీ,ఇంకా ఎంత మిగులు భూమి ఉంది,మార్కెట్ విలువ తదితర అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు.ఏ రైతుల నుంచి భూమిని కొనుగోలు చేశారూ, లబ్ధిదారుల వివరాలు ఇవ్వాలన్నారు అదే విధంగాఅక్కడక్కడా లేఅవుట్లో సామాజిక అవసరాలకు సంబంధించిన స్థలాలు ఆక్రమణకుగురైనట్లు,కొన్ని చోట్ల స్థలాలు అన్యాక్రాంతం అయినట్లు యనమల దృష్టికి రావడంతో వీటిపై కూడనివేదిక అందజేయాలని యనమల ఆదేశించారు.అదే విధంగా కూడామరియు మున్సిపల్ అధికారులతోజరిగిన సమీక్షలో పట్టణాభివృద్ధి చర్చకు వచ్చింది.అన్నా కేంటిన్ల ఏర్పాటు



కూడ ప్రతిపాదనలు అధికారులు యనమల ముందు ఉంచారు.

# ఘనంగా రిటైర్డ్ ఎంఈఓ కే మహేందర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

అక్షరవిజేత, పాపన్నపేట

పాపన్నపేట మండల రిటైర్డ్ మండల విద్యాధికారి, మండల కేంద్రమైన పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే మహేందర్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన పాపన్నపేటలోని మహేందర్ రెడ్డి నివాస గృహంలో స్నేహితులు,ఆత్మీయులు, శిష్యులు మహేందర్ రెడ్డి తో కేకు కట్ చేయించి, జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినోత్సవ వేడుకల్లో రిటైర్డ్ ఎంఈఓ బి మోహన్ రాజ్, పాపన్నపేట మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, గ్రంథాలయ లైబ్రరీ కే నరేందర్ రెడ్డి, మల్లంపేట మాజీ సర్పంచ్ పట్లోళ్ల బాపురెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు టప్ప రాములు,జర్నలిస్టులు ఎన్ బాలకిషన్, కల్లేటి సంగమేశ్వర్, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, మహేందర్ రెడ్డి శిష్యవర్గం,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఈస్గామ్ శివ మల్లన్న ఆలయంలో శాకంబరీ ఉత్సవములు




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలం ఈస్గామ్ శివమల్లన్నఆలయంలో పవిత్ర ఆషాఢ మాసమును పురస్కరించుకుని శ్రీమహాకాళి అమ్మవారు, శ్రీశీతలమాత అమ్మవారు గర్భాలయంలో కొలువైన శ్రీ పార్వతిదేవి మాతలకు శాకాంబరి ఉత్సవమునునిర్వహించారు. శివమల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించి తదుపరి ముగ్గురు అమ్మలకు అభిషేకములు, కూరగాయలతో అమ్మవార్లకు ప్రత్యేకాలంకరణ చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు పండితులు తీర్థ ప్రసాదములు అందజేసారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి.

## పేట అదనపు కలెక్టర్.



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ
నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులకు ఆదేశించారు.వివిధ ప్రాంతాలకు చెందినవారు దరఖాస్తు చేసుకున్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి లో పెన్షన్, భూ సమస్యలకు సంబంధించినవి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంట వెంటనే పరిష్కారం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ. వో. నర్సింగ్ రావు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డుకు మరమ్మతు పనులు చేసిన అన్వర్....





అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
నారాయణ పేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని నారాయణపేట వెళ్లే రహదారిలో గల మాణిక్యేశ్వరి మాత టెంపుల్ దగ్గర రోడ్డు గుంతలు పడ్డాయి దీంతో ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయంపై ఆర్ అండ్ బి అధికారులు , జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు. సోమవారం నాడు మాణిక్యేశ్వరి మాత దేవాలయం దగ్గర ఏర్పడిన గుంతలను అన్వర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్ఎస్ యు ఐ మరికల్ మండల నాయకులు అన్వర్ సాదాత్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి రోడ్డు ఏర్పడిన గుంతలను మొరం వేసి మరమ్మతు పనులు చేపట్టడం జరిగింది.

# అంగన్వాడి టీచర్ల హామీలను పరిష్కరించండి.

**అంగన్వాడీ జీవో 10 అమలు పరచండి.**

**ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా.**

**తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు అనుబంధం ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా**





అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారువనపర్తి పాలిటెక్నిక్ నుండి సోమవారం భారీ వర్షంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఉదయం నుంచి సాయంత్రం వరకు ధర్నా నిరసన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మెగా రెడ్డి తరఫున వారి పర్సనల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాసులు గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గం బాధ్యులు సతీష్ లకు 20 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డితో ఫోన్లో మాట్లాడి మీ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తెచ్చి అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు . ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ,సిఐటియు జిల్లా కార్యదర్శి పాల్గొని ప్రసంగిస్తూ గత ప్రభుత్వం హాయంలో జీవో నెంబర్ 10 తెచ్చి టీచర్ కు లక్ష రూపాయలు, హెల్పర్ కు 50 వేలు ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని ప్రకటించడంతో రాష్ట్రమంతా 24 రోజులు నిరవధిక సమ్మె నిర్వహించటం జరిగింది. ఈ సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం టీచర్కు రెండు లక్షలు ఇస్తామని, హెల్పర్ కు లక్ష రూపాయలు ఇస్తామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని ఒప్పందం కుదిరింది. అట్టి ఒప్పందాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. అట్టి ఒప్పందాన్ని అమలు చేయాల్సిన నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనపెట్టి పాత జీవో నెంబర్ 10ని అమలు చేస్తామని, టీచర్కు లక్ష రూపాయలు ,హెల్పర్ కు 50,000 ఇస్తామని ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు ఆందోళనకు సిద్ధమయ్యారు. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్కు రెండు లక్షలు ఇవ్వాలని, హెల్పర్ కు లక్ష రూపాయలు ఇవ్వాలని, చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని, వాలంటరీ రిటైర్మెంట్ స్కీము అమలు చేయాలని , కాంగ్రెస్ మేనిఫెస్టో లో పెట్టిన ప్రకారం కనీస వేతనం 18000 అంగన్వాడీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్లు ఇవ్వాలి .ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ తీర్మానం 45 ప్రకారం అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించాలి .పర్మినెంట్ చేయాలి .24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాజు మాట్లాడుతూ అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి చెల్లించాలని, మరణించినప్పుడు మట్టి ఖర్చులకు టీచర్లకు 20,000 ఇస్తున్నారు. హెల్పర్లకు కూడా 20000 అమలు చేయాలని డిమాండ్ చేశారు.
అనంతరం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద ,జిల్లా కార్యదర్శి బి .నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి .కవిత ప్రసంగిస్తూ అంగన్వాడీలకు ఆరోగ్య లక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని పిల్లలకు ఒక్కొక్కరికి ఐదు రూపాయలు, గర్భిణీలు బాలింతలకు పది రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రానికి నెలకు రెండు సిలిండర్లు ఇవ్వాలని కోరారు. అంగన్వాడీలకు ఆసరా పెన్షన్, కళ్యాణ లక్ష్మి ఇతర సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ అంగన్వాడీలకు గుది బండ లాగా మారిన జీవో నెంబర్ 14 రద్దు చేయాలని, నేడు పెబ్బేరు సిడిపిఓ గారు రాష్ట్రవ్యాప్త ధర్నాలు భాగంగా పోరాడుతుంటే జీవో నెంబర్ 14 పెట్టి భయపెట్టేందుకు మెమోలు ఇస్తుందని ఈ ధర్నాకు వచ్చిన వాళ్ళందరికీ మెమోలిఇస్తుంది .. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం .రాష్ట్రవ్యాప్త ధర్నాలు పాల్గొన్న అంగన్వాడీలకు మెమొలివడం అంటే నిర్బంధాన్ని పెంచడం సిడిపిఓపై పోరాటం చేయడానికి సిఐటియు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలన్నారు. పక్కా బవనాలు నిర్మించాలని ,బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని, ఐసిడిఎస్ కు సంబంధం లేని ఇతర పనులు అప్పజెప్పరాదని అన్నారు. ఖాళీలని భర్తీ చేయాలని, వేసవి సెలవులు పాఠశాలలో వలె ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ,పెబ్బేరు, ఆత్మకూరు ప్రాజెక్టుల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు అందరూ పాల్గొనడం జరిగింది. వర్షాన్ని లెక్కచేయక వచ్చిన వారికి సిఐటియు జిల్లా కమిటీ అభినందనలు తెలిపింది .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, డి .కురుమయ్య, సిఐటియు నాయకులు మద్దిలేటి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోశాధికారి రాధా, నాయకులు వెంకటేశ్వరమ్మ, రమాదేవి, భాగ్యలక్ష్మి, వనపర్తి ప్రాజెక్టు కార్యదర్శి సుమతి, విజయ, అరుణ ,సంధ్యారాణి ,నాగేంద్రమ్మ, వెంకటేశ్వరమ్మ , ఇందిరా, విజయలక్ష్మి ,ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు

# డల్లాస్ లో రోహిత్ శర్మకు ఘనస్వాగతం పలికిన ఇందూరు వాసి శరత్ పొద్దుటూరి







అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : భారత క్రికెట్ కెప్టెన్ ప్రపంచ విజేత అయిన రోహిత్ శర్మ జూలై 14 2024న టెక్సాస్ స్టేట్ లోని ఫిస్కోలో దేశీ చౌరస్తా రెస్టారెంట్ సందర్శించి చౌరస్తా ప్రామాణికమైన ఇరానిచాయ్ ను తాగారు. నిజామాబాద్ వాస్తవ్యుడైన శరత్ పొద్దుటూరి ఆన్ ఇన్వన్ దేశీచౌరస్తాని యూ. ఎస్.ఏ. లో స్థాపించి, తనకి ఇష్టమైన ఇరానీ చాయ్ ను యూ.ఎస్.ఏలో మొట్టమొదటిసారిగా అందరికీ రుచి చూపించారు. 2022 సంవత్సరంలో కొప్పెల్ సిటీ, టెక్సాస్లో మొదటి డ్రైవ్ రెస్టారెంట్ ప్రారంభించబన రెండు సంవత్సరాలలో 14 బ్రాంచీలుగా అభివృద్ధి చెందిందన్నారు. దీనికి ఆయన సతీమణి నాగిని, బావమరిది కొండెల వంశీకృష్ణ వెన్నుముకగా నిలబడి అభివృద్ధిని సాధించారన్నారు. శరత్ పొద్దుటూరి విజన్ మన భారతీయ సంస్కృతికి సంబంధించిన అన్ని వస్తువులు, కూరగాయలు, వంటలు దేశానికి దూరంగా వున్న మన వారందరికీ అందించటమే కాకుండా, అన్ని లోకేషన్లలో కలిపి సుమారు 300 మందికి పైగా అన్ని దేశస్తుల యువతకు ఉపాధి కల్పిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ అందరి మన్ననలను పొంది భారతీయులకు గమ్యస్థానంగా రూపుదిద్దటానికి కారణమైన మన శరత్, నాగిని, వంశీ నిజామాబాద్ వాసులు కావటం మనకు గర్వకారణంగా నిలిచారు. రోహిత్ శర్మ చౌరస్తా సభ్యులతో , హాజరైన భారతీయులతో 30 నిమిషాలు ఫొటోలు దిగుతూ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. తనకు ఇష్టమైన భోజనం అన్నం, పప్పు ఇష్టపడుతానన్నారు. భగవంతుని కృప, అందరి ఆశీస్సులతో చౌరస్తాలోని ప్రతి ఒక్కరి కృషి, అచంచలమైన మద్దతు, శ్రమ, నిబద్ధత వలన చౌరస్తా ఒక బ్రాండుగా అభివృద్ధి చెందింది. ఈ ప్రయాణంలో భాగమైన చౌరస్తా కుటుంబంలోని ప్రతి ఒక సభ్యునికి శరత్, నాగిని, వంశీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నంగునూర్ మండలంలో 10 జి పి,ఐఐటి వచ్చిన విద్యార్థులకు సన్మానం

## ఉపాధ్యాయుల,విద్యార్థుల కృషి అభినందనీయం మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి




అక్షర విజేత నంగునూరు
నంగునూర్ మండలం నర్మేట హైస్కూల్ లో 10 జిపిఎ / బాసర ట్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థులకు బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో సన్మాన చేయడం జరిగింది సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లాపరిషత్ పాఠశాల-నర్మేట పదవ తరగతి ఫలితాలలో అద్భుతమైన ఉత్తీర్ణత సాధించి బాసర ఐ ఐ టి సీటు సంపాదించినటువంటి 34 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల బిఆర్ఎస్వి బృందం కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి మాజీ జడ్పీటీసీ రాగుల సారయ్య, పిఎసిఎస్ చైర్మన్ కొల రమేష్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్ మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు గోవిందారం రవి నాయకులు పుప్పాల నారాయణ రంగు రాజు డాక్టర్ వెంకన్న ఆకుబత్తిని రాము రచ్చ సిద్దు వెంకట్ రెడ్డి ఉల్లి మల్లయ్య దేవులపల్లి కృష్ణ గందమాల శ్రీకాంత్ రాయిలి కుమార్ యాదవ్ మిట్టపల్లి బాలరాజ్ అనిల్ యాదవ్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూలై 16,2024

## అధిక వర్షాలు కారణంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## డి ఎం హెచ్ ఓ డాక్టర్ శశికళ



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
జోగులాంబ గద్వాల జిల్లాలో అధిక వర్షాలు పడుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ తెలిపారు . జిల్లాలో కురుస్తున్న వర్షాలకు గ్రామ పట్టణ ప్రాంతాల్లో దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్ వ్యాధుల వ్యాధులతోపాటు వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధు లు ఇన్ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్ ఏ. ఈ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయని ఈ వ్యాధులు బారిన అన్నీ వయసుల వారు పడుతుంటార ని కానీ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుందని అందరూ ఇళ్లలో ఆహార పదార్థాలపై మూతలు ఉంచుకోవాలని నీటిని కాచి వడపోసి త్రాగాలని పరిశుభ్రతను పాటించాలని, భోజనానికి ముందు మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన అనంతరం సబ్బుతో చేతులు కడుకోవాలని డాక్టర్ శశికళ సూచించారు. జిల్లా నందు ఓఆర్ఎస్ డిపోలను ఏర్పాటు చేసి అత్యవసర మందులతో ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది,ఆశా కార్యకర్తలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారులు సిబ్బందితో ఏ ఎన్ ఎం లు, హెల్త్ సూపర్వైజర్లతొ ,ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి, ఎవరికైనా వైద్య ఇబ్బందులు ఉన్న వారిని తక్షణమే 108 సహాయంతో జిల్లాకు పంపాలని సూచించారు.

## ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి
## జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి (48) ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వరులు, నర్సింగరావు లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికి అప్పడు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి ఇంటర్ విద్యార్థి మృతి

అక్షర విజేత బోనకల్ : కడుపు నొప్పి తాళలేక ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థి పురుగుమందు తాగి మృత్యువాత పడ్డ సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే రావినూతల గ్రామానికి చెందిన బోయినపల్లి రిషిత(17) తండ్రీ అచ్యుతరావు పదవ తరగతి పూర్తయిగా ఇంట్లో ఖాళీగా ఉంటుంది.సోమవారం తల్లిదండ్రులు వ్యవసాయ పనులను నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లడంతో ఇంటిలో ఉన్న రిషిక కు కడుపునొప్పి తీవ్రంగా రావడంతో తట్టుకోలేక ఇంటిలో ఉన్న పురుగుల మందు తాగి కొద్దిసేపటికి తర్వాత గమనించిన చెల్లెలు చుట్టుపక్కల వారికి సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని చూసేసరికి అప్పటికే ఆమె అపస్మారకు స్థితిలో పడి ఉండడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అక్కడ వైద్యం తీసుకుంటూ మరణించినట్లు బంధువులు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అక్కడ వైద్యం తీసుకుంటూ మరణించినట్లు బంధువులు తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గద్వాల అభివృద్ధికి పూర్తి సహకారిస్తాం
# సీఎం రేవంత్ రెడ్డి





అక్షర విజేత జోగులాంబ గద్వాల్ ప్రతినిధి
గట్టు ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు విడుదల చేసి సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఎమ్మెల్యేకృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు.సోమవారం హైదరాబాద్ లో సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టు నిర్మాణ పనులు, అభివృద్ధి పనులపై సిఎంకు వినతి పత్రం అందజేశారు. గద్వాల నియోజకవర్గంలోని నెట్టెంపాడు, ర్యాలంపాడు, ప్రాజెక్టుల నిర్మాణంలో నీటి సామర్థ్యంలో పెంచాలని, అదే విధంగా గట్టు ఎత్తిపోతల పథకం నీటి సామర్థ్యాన్ని పెంచుతూ నిర్మాణానికి నిధులను విడుదల చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పెండింగ్ పనుల కోసం నిధులను విడుదల చేయాలని విన్నపించారు. అదేవిధంగా గద్వాల నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సీఎం దృష్టికి తీసుకెళ్లి, గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి స్థానుకూలంగా స్పందించి గద్వాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి, త్వరతిగతిన అభివృద్ధి పనులు పూర్తయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వెల్లడించారు.

## చీటింగ్ కేసులో రౌడీ షీటర్ రిమాండ్

అక్షర విజేత రామకృష్ణాపూర్
మందమరి మండలం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజ్ కుమార్ అనే వ్యక్తి ఇల్లు అమ్మి డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా, డబ్బులు ఇవ్వకుండా బెదిరించిన కేసులో రామాంజనేయులు అనే వ్యక్తికి భూమి రిజిస్ట్రేషన్ చేసి డబ్బులు తీసుకొని భూమి ఎక్కడున్నదో చూపెట్టకుండా తిప్పుతూ తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన మరొక కేసులో నిందితుడైన రౌడీ షీటర్ కూనరపు మల్లేష్. గద్దె రాగడి అనునతడు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అమాయక ప్రజలకు భూములను అమ్ముతూ, డబ్బులు తీసుకుని తప్పుడు రిజిస్ట్రేషన్ చేస్తూ, అక్రమంగా డబ్బులు సంపాదిస్తూ, అమాయకపు ప్రజలను మోసం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నా మూడు కేసులలో నిందితుడైన , రౌడీషీటర్ కూనారపు మల్లేష్ ను రామకృష్ణాపూర్ ఎస్ఐ జి. రాజశేఖర్. అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా భూములు అమ్ముతాను అని చెప్పి డబ్బులు తీసుకొని తప్పుడు రిజిస్ట్రేషన్ చేసి అక్రమంగా డబ్బులు సంపాదిస్తూ అమాయకపు ప్రజలను బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేసి, మోసం చేసినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఒక్క ప్రకటనలో తెలపడం జరిగింది.రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా భూములు అమ్ముతాను అని చెప్పి డబ్బులు తీసుకొని తప్పుడు రిజిస్ట్రేషన్ చేసి అక్రమంగా డబ్బులు సంపాదిస్తూ అమాయకపు ప్రజలను బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేసి, మోసం చేసినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఒక్క ప్రకటనలో తెలపడం జరిగింది.ప్రజలను బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేసి, మోసం చేసినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఒక్క ప్రకటనలో తెలపడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి సభ్యుల కుటుంబాలకు “అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్” ద్వారా చెక్కుల పంపిణీ



అక్షర విజేత, రాయికల్:
రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామం కు చెందిన బిజెపి పార్టీ బూత్ స్థాయి సభ్యులు రాజారపు శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం రోజు వారి కుటుంబ సభ్యులకు నిజామాబాద్ ఎం.పీ. ధర్మపురి అరవింద్ “బిజెపి బూత్ స్థాయి సభ్యుల సంక్షేమ నిధి” నుండి ఒక లక్ష రూపాయలు (1,00,000/-రూ.ల) చెక్కును శ్రీనివాస్ భార్య స్వప్నకు అందజేశారు. శ్రీనివాసుకు ఇద్దరు కుమారులు సిద్ధార్థ, పార్థసారథి వున్నారు, పార్టీ కొరకై పనిచేసే ఏ కార్యకర్తకైనా పార్టీ అండగా ఉంటుందని నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

# తాసిల్దార్ కార్యాలయం ఎదుట కండ్ల గంతలు కట్టుకొని బిజెపి నాయకుల నిరసన

అక్షరవిజేత, ముస్తాబాద్
ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ అధికారులు ఫోటో కాల్ పాటించలేదని తాసిల్దార్ కార్యాలయం ముందు బీజేపీ నాయకులు కండ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. శనివారం రోజున మండలంలో ప్రభుత్వ అధికారికంగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చేపట్టింది. ఇక్కడ వేసిన ఫ్లెక్సీ పై కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటం లేకుండా అలాగే ప్రొటోకాల్ ప్రకారం ఫోటో ఎందుకు ఏర్పాటు చేయలేదని సంభందిత అధికారి తాసిల్దార్ ను నిలదీశారు. తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ఫ్లెక్సీ లో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోటోని వేయకుండా అధికారులు అవమానం పరిచారు అని ప్రభుత్వ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని బాధ నరేష్ డిమాండ్ చేశారు. దీనికి కారణమైన తహసిల్దార్ బీజేపీ నాయకులు అడగగా ఇకముందు అటువంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని హామీ ఇవ్వడంతో నాయకులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో భారతీయ



జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి బాద నరేష,. ఓబిసి మండల అధ్యక్షులు చిగురు వెంకన్న, మండల బీజేవైఎం అధ్యక్షులు కుడుకల జనార్ధన్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు కళ్యాణ్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు చిట్టి శ్రీనివాసరావు, కరెడ్ల రమేష్ రెడ్డి గూడ బాల్రెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు తిరుపతి యాదవ్, బిజెపి నాయకులు కస్తూరి కార్తీక్ రెడ్డి కోలా కృష్ణ గౌడ్, గున్నల రమేష్ గౌడ్, పిట్ల ఎల్లం శ్రీను, మద్దికుంట రమేష్, చీకోటి మహేష్, రంజిత్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

విజేత
మంగళవారం జూలై 16,2024
హైదరాబాద్

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION



# కోటనందూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఫర్నిచర్ మరమ్మతులు

## టిడిపి యువ నాయకులు వెంకట కృష్ణారావు.



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గ కోటనందూరు మండలం కోటనందూరు ప్రభుత్వ ఆసుపత్రికి కోటనందూరు తెలుగుదేశం యువ నాయకులు వెలగా వెంకటకృష్ణారావు ప్రతి నెల ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ యోజన పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ ఆసుపత్రిని పరిశీలించగా రోగులు పడుకునే మంచాలు సరిగా లేకపోవడంతో వెంటనే స్పందించి ఆస్పత్రిలో ఉన్న మంచాలు టేబుళ్లు ఆదివారం వాటిని రిపేర్ చేయించి నారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోడపాటి సత్యనారాయణ,పల్లా రామకృష్ణ, పల్లా కిషోర్ ,లక్కాకుల బాబ్జి పాల్గొన్నారు.

# రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకద్ర మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు.



అక్షర విజేత దేవరకద్ర
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు కార్పొరేషన్ లకు నూతన చైర్మన్ ల నియామకం చేసింది. అందులో భాగంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డిని రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అన్వేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛంతో హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హత్నూర ఐటిఐ కాలనిలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం ఏర్పాటు చెయ్యాలి

## బిజెపి హత్నూర మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్




అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
హత్నూర గ్రామ పంచాయతీ పరిధిలోని ఐటిఐ కాలనిలో ప్రభుత్వ చౌక ధరల దుకాణం ఏర్పాటు చెయ్యాలని సోమవారం నాడు బీజేపీ హత్నూర మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి వినతిపత్రం సమర్పించారు. ఐటిఐ కాలనిలో 600 లకు పైగా వడ్డెర కార్మికులు, బుడగ జంగాల ప్రజలు మరియు బలహీన వర్గాల ప్రజలు దినసరి కూలీలుగా కులవృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పరంగా వచ్చే రేషన్ సరకులు తీసుకోవడానికి వారు రాకపోకల నిమిత్తం 5 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వస్తుందని చెప్పారు. కావున కలెక్టర్ గారు స్పందించి నూతన రేషన్ షాపు మంజూరు చేయాలని నాగప్రభు గౌడ్ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కి విన్నవించారు.

# అఖిల భారత గిరిజన ఉద్యోగస్తుల సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

## జిల్లా అధ్యక్షులుగా గరిక శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శిగా భూక్య.శోభన్ నాయక్ నియామకం.





అక్షర విజేతఖమ్మం టౌన్ :-
ఖమ్మం నగరంలో బంజారా భవనం నందు అఖిల భారత గిరిజన ఉద్యోగస్తుల సంఘం జాతీయ అధ్యక్షులు పివి రమణ సమీక్షంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా గరిక శ్రీనివాస్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్య శోభన్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . వీరితోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్ గా చాట్ల చంద్రయ్య , గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ శంకర్ , జిల్లా ట్రెజరర్ గా పుట్టబంతి బాలస్వామి , జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మేచర్ల రాధ , పురుష విభాగం నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా జరుపుల వీరన్న , నల్లగొండ శివకోటి , ధరావత్ రాములు నాయక్ , మొగిలి రఘు , కిన్నెర కార్తిక్ , మొగిలి శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శిలుగా పుట్టబంతి శ్రీనివాస్ , బానోత్ ముత్తయ్య , పూనం నాగేశ్వరరావు , దుగ్గిరాల శ్రీనివాస్ , లచ్చు నాయక్ , ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా గరిక సాంబశివరావు , భుక్య దేవా నాయక్ ,బి దేవేందర్ నాయక్ , ఎర్రబడి ఇసాక్ , మేడ నాగ ప్రసాద్ , జిల్లా కార్యవర్గ సభ్యులుగా మొగిలి నాగేశ్వరరావు , బి బాలాజీ , అంగిడి రాంబాబు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రావూరి రాజు , పుట్ట బంతి బాలస్వామి , బానోత్ మంగ్య నాయక్ లను నియమించారు . ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శులు వారు ఇరువురు మాట్లాడుతూ గిరిజన ఉద్యోగస్తుల హక్కుల కొరకు మరియు సమస్యల పరిష్కారానికి , సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు .

# రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన కౌన్సిలర్, మైనార్టీ నాయకుడు జహంగీర్ ఖాన్



అక్షర విజేత, రాజేంద్రనగర్
శంషాబాద్ మున్సిపాలిటీ కౌన్సిలర్, మైనార్టీ నాయకుడు మహమ్మద్ జహంగీర్ ఖాన్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం రేవంత్ రెడ్డి నివాసంలో ఆయన కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని జహంగీర్ ఖాన్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే విధంగా చొరవ తీసుకొని పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు గణేష్ గుప్తా. మున్సిపల్ చైర్ పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి. మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన ఐజేయు సభ్యులు



అక్షర విజేత వాజేడు
వాజేడు మండలంలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఐజేయు మండల అధ్యక్షులు కావిరి నరసింహ రావు ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ రాహుల్ చంద్ర వర్మ కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా కావిరి నరసింహ రావు మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం ఆరాటపడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వానికి ప్రభుత్వాధికారులకు ప్రజలకు వారధిగా నిలుస్తున్న వర్కింగ్ జర్నలిస్టు సమస్యలైనటువంటి అక్రిడేషన్ హెల్త్ కార్డ్స్ ఇళ్ల స్థలాలు బస్ పాస్ వంటి సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులను ఏ మాత్రం పట్టించుకోలేదని నిరంతరం ప్రజాసేవలో ఉంటున్న మాకు ఇప్పుడు కొలువుదీరిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మా సమస్యలు పరిష్కరించాలనిఅన్నారు
స్పందించిన డిప్యూటీ తాసిల్దార్ రాహుల్ చంద్ర వర్మ మాట్లాడుతూ మీ సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ప్రభుత్వపరంగా మేము చేయవలసిన పని తప్పకుండా చేస్తామని తర్వాత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బట్టి మీకు అన్ని వసతులు ఉంటాయని అన్నారు ప్రజా సేవలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని మీ శ్రమకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కావలి నరసింహారావు బొల్లె వెంకటేశ్వర్లు కోర్స యుగంధర్ పట్టం రామ్మూర్తి మనోజ్ రేపాకుల శివ ఉదయ్ భాస్కర్ శోభన్ గుడివాడ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో ఇంటింటా మలేరియా సర్వే



అక్షర విజేత వాజే డు
ములుగు జిల్లా వాజేడు మండలం వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లం అప్పయ్య గారు డి ఎం హెచ్ ఓఅల్లం అప్పయ్య ఆదేశాల మేరకు వాజేడు వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొమరం మహేంద్ర తన సిబ్బందితో కొంగాల మరియు ఎడిజర్లపల్లి పంచాయతీలలో ఇంటింటా మలేరియా సర్వే వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొంగాల గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వాజేడు వైద్య అధికారి మాట్లాడుతూ కుటుంబాలలో ఎవరికైనా జ్వరం వచ్చినట్లయితే వెంటనే వైద్యశాలకు వచ్చి రక్త పరీక్షలు చేయించుకుని వైద్యం చేయించుకోవాలని సూచించారు. అనంతరం ఎడిజర్లపల్లి గ్రామపంచాయతీలోని ముత్తారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 32 మంది గర్భవతులను ముగ్గురు బాలింతలను ఒక క్షయ వ్యాధిగ్రస్తులను పరీక్షలు నిర్వహించారు అంతేకాకుండా వాజేడు మండల వైద్యాధికారి మాట్లాడుతూ దోమలు కుట్టకుండా చూసుకోవాలని నిలువ ఉన్న నీటిని పారబోయాలని సూచించారు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. మధుమేహం రక్తపోటు ఉన్నవారు తప్పనిసరిగా నెల నెల మందులు తీసుకోవాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వైద్యాధికారి కొమరం మహేంద్ర సిహెచ్ఓ సూర్య ప్రకాష్ రావు హెల్త్ సూపర్వైజర్స్ కోటిరెడ్డి వెంకటరమణ హెల్త్ అసిస్టెంట్ శేఖర్ ఏ ఎన్ ఎం ఛాయాదేవి కన్యాకుమారి మరియు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు నాగమణి వెంకటమ్మ నాగలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.



Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNE HITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,